నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 30 మార్చి 2023

కార్పొరేట్ కంపెనీల వ్యవసాయం తరిమేద్దాం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో కార్పొరేట్ కంపెనీల వ్యవసాయాన్ని తరిమేసి సాంప్రదాయ సేద్య వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దామ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అన్నారు. బుధవారం వ్యవసాయ కూలీల దినోత్సవం పురస్కరించుకొని తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీల వ్యవసాయం వల్ల మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని గుర్తు చేశారు రసాయనాల మందులను వాడడం బందు చేసుకుందామని సేద్యప్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రతిదార్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



నర్సరీపై శ్రద్ధ వహించాలి: ఎంపీడీవో

నవతెలంగాణ- మహమ్మదాబాద్



గ్రామాల్లో నర్సరీపై గ్రామ కార్యదర్శులు శ్రద్ధవహించాలని ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాదిర్యాల్‌లో బుధవారం నర్సరీని, కంపోస్ట్‌షెడ్, పల్లె ప్రకృతి పనులను పరిశీలించారు. నర్సరీలో ఉన్న మొక్కలకు వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నీరు సక్రమంగా పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రుడు,సెక్రటరీ హాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ కాంత్‌రెడ్డి, చౌదరి చిన్న బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాడర్‌లో 'కలవరం'

మొన్నటివరకు టీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహం. ప్రతిపక్షాల ముందు ఉద్యమపార్టీగా పోజులు. సంక్షేమ పథకాలు అమలు చేశామని ఈసారి ఎన్నికల్లో తిరిగి మేమే గెలుస్తామన్న ధీమా ఉండేది. నేడు ఆ పరిస్థితులు లేవు. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు కవిత లిక్కర్‌లో స్కాంలో ఈడి ముందు నిలబడటం, రెండోది పేపరు లీకేజీతో తెలంగాణ ప్రభుత్వం ఉక్కిరి బిక్కిరి అవుతోంది. మరి ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా గురుకుల పాఠశాల ఆత్మహత్య రాష్ట్రాన్ని వణికిస్తోంది. ఈ మూడు విషయాల్లో మీడియా సమావేశంలోనూ.. ఏమి చెప్పుకోవాలో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. దీంతో ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. బీఎస్పీ అయితే ఏకంగా లీకేజీ విషయంలో దీక్ష చేస్తామని హెచ్చరించింది.

- ఎన్నికలకు ముందు పార్టీలో విపత్తు
- టీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కరువు
- దూకుడు పెంచిన ప్రతిపక్షాలు
- పడిపోయిన టీఆర్ఎస్ గ్రాఫ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో టీఆర్ఎస్ చప్పబడింది. ఎక్కడ చూసినా వారి మోహంలో నిరాశ తాం డవిస్తోంది. మొన్నటి వరకు ఓ వెలుగు వెలిగిన క్యాడర్ ఒక్కసారి కుప్పకూలినంత పని అయ్యింది. ముఖ్యంగా పాలమూరు, వనపర్తి జిల్లాలకు పేపరు లీకేజీ మరక అంటుకుంది. ఇప్పట్లో ఇది తుడిచేస్తే... చెరిగిపోనిది. రోజుకో మలుపు తిరుగుతూ... రాజుకుంటుంది. మరో ఏడాది లోపు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న సమయంలో ఇటువంటి ఘటనలు జరగడాన్ని టీఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఒకసారిగా టీఆర్ఎస్ శ్రేణుల్లో నిరుత్సాహం ఆవరించింది.

బీజేపీ పైనా విమర్శలు..

జిల్లాలో ఒక టీఆర్ఎస్ పైనే కాదు బీజేపీ పైనా విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర పరిధిలో ఉండే అనేక ఘటనలకు బాధ్యత వహించాలని కాంగ్రెస్‌తో పాటు టీఆర్ఎస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వేల కోట్లను బీనామి పేర్ల మీద అక్రమాలకు పాల్పడిన ఆధానీని ఎందుకు చట్టపరంగ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పేదల ఆర్థిక పరిస్థితులు తగ్గి ఆధానీ వంటి వారి ఆస్తులు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రధాని మోడీ వల్లనే ఈదంతా జరుగుతుందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ శ్రేణులు ప్రతి దాడులకు పాల్పడుతు న్నారు. ముఖ్యంగ దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ... ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

వాస్తవాలను వెలికి తీసి దోషులను శిక్షించాలి



లిక్కర్‌స్కాం అయినా... లికేజీ వ్యవహారమైనా... దోషులకు శిక్ష పడాల్సిందే. ముఖ్యంగా బాధ్యతాయుత 0హోదాలో తప్పులు చేయడం సరికాదు. సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు క్షోబ కలిగే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

- ఎస్పీ నరసింహ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలపై జిల్లా పోలీసుల తరపున సుదర్శన్ కన్వెన్షన్‌హాల్‌లో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచిం చారు. చదువులో ఉత్తమ ప్రతిభను సాధిస్తే విద్యార్థులు తమ జీవితాలను బంగారుమయంగా తీర్చిదిద్దుకోవచ్చ న్నారు. అలాగే విద్యార్థినీలు అపరిచిత వ్యక్తులు ఎవరైనా తమరితో మాట్లాడడానికి ప్రయత్నించినట్లయితే వెంటనే షీటీం వారికి సమాచారం అందించాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను షేర్ చేయొద్దని అన్నారు. వాట్సప్ ,ఫేస్బుక్, జిమెయిల్ ఫేస్బుక్, మానుకో వాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లు అయితే 100, సీటీంకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, ఎంఈవో/ప్రధానోపాధ్యాయురాలు, కె జయశ్రీ, టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కళ్యాణం

మహమ్మదాబాద్: మండల పరిధిలోని మహమ్మదాబాద్, రామాలయంలో, గాదిర్యాల్‌లో శ్రీ రామనంద జ్ఞాన తపోవన ఆశ్రమం, గురువారం సీతారాముల కల్యాణం మహోత్సవం, యజ్ఞలు, సాయంత్రం శకటోత్సవం జరుగుతుందని, భక్తులు వచ్చి కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయా లని మాజీ డీసీసీబీ చైర్మన్ రుద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు.

పేదలకు కంటికి వెలుగు

మహమ్మదాబాద్: మండల పరిధిలోని బుధవారం దేశాయిపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ రఘుయాదవ్, క్యాంప్ ఆఫీసర్ దిలీప్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమంతో పేదలకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ప్రైవేట్ దవాఖానాకెళ్లి చూపించుకునే ఆర్థిక స్తోమతలేని వారికి కంటివెలుగు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అజీమ్, సీతాబాయి, గౌతమి, కొండమ్మ, లలిత, సెక్రటరీ రవీందర్, అంగన్వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ -హన్వాడ

హైదరాబాద్‌లో ఇందిరాపార్క్‌దగ్గర తలపెట్టిన జనచైతన్య బస్సుయాత్ర ముగింపు కార్యక్రమానికి మండల సీపీఎం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు లక్ష్మయ్య మాట్లాడుతూ.. సీపీఎం ఆధ్వర్యం లో చేపట్టిన జనచైతన్య బస్సుయాత్ర వివిధజిల్లాల గుండా కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సభలు సమావేశాలు నిర్వహించారన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, మాసయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

జడ్చర్ల : మండలంలోని ఆలూరు గ్రామం జెడ్పీపరిషత్ ఉన్నతపాఠశాల పదోతర గతి విద్యార్థులకు బీటీఎస్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ వారు పరీక్షల ప్యాడ్ లు, పెన్నులను అందజేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశం సందర్భంగా బీజేపీ నాయకురాలు బాలాత్రిపుర సుందరి తమ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న పదోతరగతి పరీక్షలలో ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రీనాథ్, బుచ్చయ్య, మనోహర్, రమేష్, నందు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకోసమే ఇంటింటి పర్యవేక్షణ

- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



జడ్చర్ల: ప్రభుత్వం అందజేస్తున్న డబల్‌బెడ్రూం ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు అందజేసినందుకే ఇంటింటికీ తిరిగి పేదలను గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కావేరమ్మపేటలోని 1,2 వార్డులలోని డబుల్ బెడ్రంలకు దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులను కలుసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబల్ బెడ్రూం ఇండ్లకోసం చాలామంది దరఖాస్తులు చేసుకున్నారని, అందరికీ న్యాయం చేసేందుకే ప్రతి కాలనీలో పర్యటిస్తున్నట్టు పేర్కొన్నారు. ముందుగా కనీసం స్థలం లేకుండా అద్దెఉంటున్న వారికి డబుల్‌బెడ్రూంలు మంజూరు చేస్తామన్నారు. అలాగే ఇంటిస్థలం ఉండి ఇల్లులేని వారికి కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డబల్‌బెడ్రూం పథకంలో భాగంగా రూ. 3 లక్షలు మంజూరు చేయి స్తామన్నారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే కాలనీలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరే పల్లిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు

జడ్చర్ల : మండలంలోని గంగాపూర్‌లో శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో బుధ వారం ఈవో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఫిబ్రవరి నెల 13 నుంచి నేటివరకు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు తమ కానుకలను హుండీలో సమర్పించారని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహి ంచగా దాదాపు రూ. 4,58,935రూపాయల నగదు వచ్చినట్లు వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్‌మేనేజర్, మాజీ సర్పంచ్ అనం తరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఓంకారం మల్లేష్, నరసింహబాబు, చంద్రమౌళి, శివ, ఆలయ ప్రధాన అర్చకు లు కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

- టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు వాకిటి అశోక్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ పట్టణంలో జర్నలిస్టు కాలనీ పేరిట ఎనుగొండ శివారులో సర్వే నెంబర్ 25లో శంకుస్థాపనచేసి డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించిన ప్రాంతంలో జర్నలిస్టులందరికీ డబుల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వాలని టీయూడ బ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు వాకిటి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. కేవలం పట్టాలున్న వారికీ ప్రా ధా న్యత కల్పించి మిగితా జర్నలిస్టులకు ఇతర ప్రాంతాల్లో ప్లాట్లు ఇస్తామని చెప్పడం జిఫ్లస్ఒన్‌లో కట్టిన ఇండ్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. సమాజం లోని ప్రతి సమస్యను ప్రతి జర్నలిస్టు ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లే ప్రయత్నంతో పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జర్నలిస్టుల సంక్షేమంకోసంకృషి చేయడం, కష్ట సుఖాలు తెలుసు కుని సహకరించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. మీడియాకు కొత్తగా వచ్చిన వారికి ప్లాట్లు ఇస్తాను అని చెప్పటం హర్షనీయమన్నారు. ఎస్వీఎస్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో పట్టాలు వాపసు ఇచ్చిన 45మందికి పోగా 55ఇండ్లు దా దాపుగా అందరి జర్నలిస్టులకు సరిపోతాయనీ మిగిలిన కొద్ది మంది జర్నలి స్టుల కు దివిటి పల్లిలో, సర్వే నంబర్ 523లో పట్టాలు కోల్పోయిన జర్నలిస్టులకు డబు ల్ బెడ్రూం ఇండ్లు ఇస్తే అందరికి న్యాయంచేసిన వారవుతారన్నారు. మరో సారి అలోచించి సానుకూలంగా స్పందించి అందరికీ జర్నలిస్ట్ కాలనీ ఎస్‌వీ ఎస్ దగ్గర, దివిటీపల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆగస్టు వరకు సాగునీరు అందిస్తాం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తిమ్మాజీపేట: రైతులు అధైర్య పడద్దని తన జన్మదిన కానుకగా ఆగస్టు 30వరకు వట్టెం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతుకు సాగునీరు అందిస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలకేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలకు అండగా ఉంటానని విద్యా వైద్యం అందించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నానని అన్నారు. ఇంటింటికీ మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు అందిస్తూ నిరుపేద విద్యార్థులకు గురుకులాలు రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంద న్నారు. సీఎం సహకారంతో రెండు నెలల్లో తిమ్మాజిపేటలో రూ. 4:30 కోట్లతో డివైడర్ ఏర్పాటు చేసి జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేకు కట్ చేశారు. 44 మందికి కళ్యాణ లక్ష్మి 11 షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ జక్కా రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాందేవ్ రెడ్డి ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు కిల్లే మల్లయ్య, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హుసేని, కవిత, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీపీవో వెంకటేశ్వర్లును కలిసి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నుంచి ఐదునెలల వేతనాలు వివిధ మండలాల్లో జిల్లా మొత్తంగా పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం గ్రాంట్స్ విడుదలచేసిన జీతాల చెక్కులు ఇవ్వకుండా స్థానికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రామపంచాయతీలైన బాలానగర్, మహమ్మదాబాద్, తాటికొండ, అలాగే జిల్లాలోవివిధ చిన్న పంచాయతీల్లో వేతనాలు లేక కార్మికులు విలవిలలాడుతున్నారని పండుగలు పబ్బాలు పేరుతో విపరీతంగా పనులు చేయించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు జీతాల గురించి మాట్లాడటం లేదని, వేతనాలు అడిగితే పనిబంద్ చేసుకొమ్మని అంటున్నారని ఆయన వాపోయారు. వాస్తవానికి కష్టపడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు లేకపోవడం బాధాకరమన్నారు. అందరికీ న్యాయం చేసే రకంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. వినతిలో అందజేసినవారిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాండు, యూనియన్ నాయకులు బ్రహ్మచారి, మాధవులు సీఐటీయూ నాయకులు తిరుమలయ్య తదితరులు ఉన్నారు.



అందరికీ సీపీఆర్‌పై అవగాహన అవసరం: ఎస్పీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రోజు రోజుకి పెరుగుతున్న గుండెజబ్బు వ్యాధుల మరణాలు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన అవసరమని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధానకార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్ ఈఎంఆర్ఐ, గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ వారి ద్వారా రురల్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో చిరువ్యాపారస్తులకు, ఆటోడ్రైవర్స్, కాలేజీ/స్కూల్ విద్యార్థులకు రురల్‌పోలీస్‌స్టేషన్‌పరిధి ప్రజలకు ఆక్సిడెంట్‌ఫస్ట్ రెస్పాండెర్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని ఆయన ఏందే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో చాలా మంది గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో ప్రతి ఒక్కరిలో సీపీఆర్‌పై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తుండడంతో ప్రతిఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఒకవ్యక్తి వివిధ కారణాలతో (యాక్సిడెంట్‌తోపాము కాటు, కుక్కకాటు, ఆసిడ్/పేస్టిసైడ్ లాంటివి సేవించి, కాల్చుకోవడం, నీటిలో పడడం) ఆపస్మరఖాస్థితిలో ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా ఉండి ఉంటే ముందుగా అతడి దగ్గరికివెళ్లి తట్టి లేపుతూ తన యొక్క మెదడు ఉత్తేజపరిచేలా చేయాలని అలా స్పందించకపోతే ఆ వ్యక్తి యొక్క నాడి పని చేస్తుందా లేదా అని పరీక్షించిన అనంతరం పని చేయని సందర్భంలో అంబులెన్స్, పోలీసులకి సమాచారం చేరవేసి అంబులెన్స్ వచ్చేవరకు సీపీఆర్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ ట్రెనింగ్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, రోడ్ సేఫ్టీ డీఎస్పీ చంద్రబాబు, రాజేశ్వర్‌గౌడ్ సీఐ రు రల్, వెంకటేశ్వర్లు ఎస్సై రురల్, ఈఎంఆర్ఐ సిబ్బంది పాల్గొన్నారు.



ఏప్రిల్ 4న జెడ్పీ సమావేశం

మహబూబ్ నగర్: జిల్లా పరిషత్ సరసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 4న ఉదయం 10:30 గంటలకు జెడ్పీసమావేశంలో నిర్వహించనున్నట్లు ముఖ్యకార్య నిర్వహణ అధికారి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న జెడ్పీసర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు, పార్లమెంట్‌సభ్యులు, శాసనస భ్యులు, శాసన మండలి సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు, అధికారులు హాజ రవుతారని ఆమె తెలిపారు. జిల్లా అధికారులందరూ వారి శాఖా పరమైన నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బీజేపీ బూటకపు మాటలను ఎండగడదాం

- సీపీఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ బూటకపు మాటలను ఎండ కట్టడానికే సీపీఎం జనచైతన్య యాత్ర నిర్వహించిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. బుధవారం సీపీఎం జన చైతన్య యాత్ర ముగింపుసభకు ఆ పార్టీశ్రేణులు మహబూబ్నగర్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కిల్లె గోపాల్ జెండా ఊపిప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్పొరేట్ విధానాలతో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి రాక ముందు 450రూపాయలు ఉన్న వంటగ్యాస్ 9సంవత్సరాలలో రూ. 1250కి చేరిందని మండిపడ్డారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ 40చట్టాలుగా ఉన్న కోడ్లను నాలుగు కోట్లుగా మా ర్చిందన్నారు. రైతుల వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయాన్ని అదోగతి పాలు చేశారని ఎద్దేవా చేశారు. విద్యుత్ సవరణ చట్టాలను తీసుకొచ్చి పేదలకు మోయలేని భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు మోదీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని గుర్తు చేశారు. దేశంలో పేద ప్రజలకు వరంగా ఉన్నటువంటి ఉపాధిహామీ పథకానికి కేంద్రనిధులు తగ్గించి పథకాన్ని నీరుగార్చే విధంగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత సంవత్సరం కంటే బడ్జెట్లో 40శాతం నిధులు తగ్గించారన్నారు. దేశ జనాభా ప్రకారం ఉపాధిహామీ పథకానికి 2,60,000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు .తెలియపరిచి చైతన్యం చేయడానికి ఈ యాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ యాత్ర ఈనెల 24న నిజాంబాద్‌లో ప్రారంభించి 15 జిల్లాలు తిరుగుతూ నేడు హైదరాబాదులో భారీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరాట్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, బస్సు యాత్ర బృందాలు నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లాదర్శి వర్గ సభ్యులు బోలె చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడియాలమోహన్, రాజ్ కుమార్, నాయకులు ప్రశాంత్, జహంగీర్, విష్ణు, అనురాధ, ప్రశాంత్, భరత్, శివ, నీల, కురుమూర్తి, నందు, ఈశ్వర్, మొగిలి నరహరితదితరులు పాల్గొన్నారు



సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని బీజేపీ వరంగల్ మాజీ ఎంపీ రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.. నిరుద్యోగ యువత ఆశలు ఆశయాలని ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటిపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీలో ఉన్న పెద్దలను వదిలేసి చిరు ఉద్యోగులను బాధ్యులుగా చూపిస్తూ ప్రభుత్వ తప్పిదాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన కుమారుడిని బిడ్డను కాపాడుకునే ప్రయత్నంలో తెలంగాణ సమాజంలోని దళితవర్గాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల కోసం బడ్జెట్ సమా వేశంలో 3200 కోట్లు చెప్పి వారి అభివృద్ధి కోసం ఖర్చు చేసింది 150 కోట్లు మా త్రమేనని అన్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తూ తన కుటుంబం మాత్రం ఆర్థికంగా బాగుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య వైద్యం పూర్తిగా గాలికి వదిలేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టు నాయక్, జిల్లా కో-శాధ్యక్షుడు శేరి పాండు రంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవిందాయక్, సుబ్రహ్మణ్యం, నాయకులు సురేష్, భాస్కర్‌నాయక్, సంతోష్ నాయక్, కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



గ్రేటర్ మహబూబ్‌నగర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా మహబూబ్‌నగర్‌ను భవిష్యత్‌లో గ్రేటర్ మహబూబ్‌నగర్‌గా తీర్చిదిద్దేదుకు కృషిచేస్తామని మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు ప్రజలు, మున్సిపల్ కౌన్సిల్, అధికారులందరూ కలిసిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ సమావేశంలో నిర్వహించిన 2023- 24 మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తాగునీరు, విద్యుత్ సమస్య, జీతాల కొరత తో సతమతమయ్యేదని, అలాంటిది ఇప్పుడు ప్రతిరోజు మిషన్ భగీరథ తాగినీటితోపాటు, పట్టణంలో అన్నిరకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2014కు పూర్వం పట్టణంలో 7500 మందికి 200 రూపాయల పెన్షన్ ఇస్తుండగా, ఇప్పుడు సుమారు 20,000 మందికి ప్రతినెల 4 కోట్ల 25 లక్షల రూపాయలు పెన్షన్ల రూపేణా ఇస్తున్నామని, 7 సంవత్సరాలలో 407 కోట్ల రూపాయలు పెన్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, సిఎంఆర్ ఎఫ్, పింఛన్లకు నియోజకవర్గంలో 1000కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పట్టణం ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ,400 ఎకరాలలో ఐటి కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నామని, 350 ఎకరాలలో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పుడు పట్టణంలో 150 కోట్ల రూపాయలతో పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే అన్ని వార్డులు పర్యటించి పనులు చేపడతామని, ఇతర శాఖల ద్వారామరో 200 కోట్ల రూపాయలతో పనులు నడుస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్నగర్ ను గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా గ్రేటర్ మహబూబ్ నగర్ గా తీర్చిదిద్దే ప్రణాళిక ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. పట్టణం మరింత అభివృద్ధి చెందితే అలాగే ఐటి కారిడార్‌లో అన్ని పరిశ్రమలు వస్తే ఆస్తి పన్ను రూపేనా వంద నుండి 200కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషిచేయాలని కోరారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ కేసీ నరసింహులు 2023- 24 సంవత్సరానికి సంబంధించి 46 కోట్ల 12 లక్షల రూపాయల అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో పన్నుల రూపేనా 27 కోట్ల 30 లక్షలు, పన్నేతర రూపేనా 17.92 లక్షలు రూపాయలు, 2022- 23 ఆర్థిక సంవత్సరం మిగులు 89.61 లక్షలుగా అంచనా బడ్జెట్ రూపొందించడం జరిగింది. కాగా 2023-24లో 45 కోట్లు అంచనా వ్యయంగా పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలోమున్సిపల్‌లో వైస్ చైర్మన్ గణేష్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ నాయక్ మాట్లాడారు. స్థానిక సంస్థలు, రెవెన్యూఅదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ ఇంజనీర్లు , కౌన్సిలర్లు హాజరయ్యారు.



అధికారులు బాధ్యతతో పనిచేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కలెక్టర్ ఆఫీస్ పక్కన పార్క్ కొరకు స్థల పరిశీలన , ఎంసీ హెచ్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ని, ఈ డబ్ల్యు ఐడీసీ అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్మించే రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. గాంధీ చౌక్ లో రోడ్ వైండింగ్ పని తనిఖీ చేశారు. అలాగే కొత్త ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌ను సందర్శించి మిగిలిన పనులను పూర్తి చేసి అప్పగించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు ఈఈ. దేశ్య నాయక్, దానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎడ్ల గిరక పోటీలు

ఆత్మకూర్ : శ్రీరామనవమి ని పురస్కరించుకొని మండలంలోని మూలమల్ల గ్రామంలో గురువారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల రెండు బండ్ల ఎద్దుల గిరక పోటీలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రక టనలో తెలి పారు. మొదటి బహుమతిగా రూ.16000, రెండో బహుమతిగా రూ.12000, మూడో బహుమతిగా రూ.8000, నాలుగో బహుమతిగా రూ. 6000 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.500లు, పోటీల నియమ, నిబంధనలు , ఒక బస్తా ఇసుక బం డిపై వేయబడును. ఒక జత ఎద్దుల వెంబడి ఐదుగురు మాత్రమే ఉండాలి.కమాండ్ ఎద్దులు కట్టకూ డదు. ఎద్దులతో కలుపట్టకూడదు. మరిన్ని వివరాలకు 9014798759, 9701329134లను సంప్రదించాలని కోరారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మున్సిపాలిటీలో 2023-24 బడ్జెట్ సమావేశం



కొత్తకోట : కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు మీ అందరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీలో 2023- 2024 సంవత్సరా ఆర్థిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను, ఇంకా ఇతరత్రా పన్నులు నేరుగా మున్సిపల్ ఖాతాలో జమయ్యేవిదంగా ఫోన్ ఫే, గూగుల్ ఫే తదితర వాటిలో పన్నులు చెల్లించే విదంగా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో పని భారం తగ్గుతుందన్నారు. మార్కెట్ సము దాయం కూడా త్వరలో పనులు పూర్తి అవుతాయని పట్టణ గ్రామాల ప్రజలకు మార్కెట్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అన్నపూర్ణ పేరుతో రూ.5లకు అన్నం పెట్టే కార్యక్రమం కొత్తకోటలో త్వరలో ప్రారంభించుకుందామని అందుకు మున్సిపల్ తీర్మానం చేయాలని సూచించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే

మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటదని ఇది వరకే మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.20కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని అన్నారు. దేశంలోని 23 రాష్టంలో 20 మున్సిపాలిటీలకు ఉత్తమ మున్సిపాలిటీల అవార్డులు వచ్చాయని అందులో తెలంగాణకు 19 మున్సిపాలిటీలు అవార్డులు అందుకున్నాయని తెలిపారు.అందులో కొత్తకోట, భూత్పూర్ మున్సిపాలిటీలకు అవార్డులు వచ్చాయని వచ్చిన గుర్తింపును ఎప్పటికి కాపాడుకోవాలని సూచించారు. అనంతరం కొత్తకోట మండలానికి సంబంధించిన 8 కళ్యాణ లక్ష్మీ చెక్కులు, 7సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని, వైస్ చైర్మన్ జయమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీని వాస్, కౌన్సిలర్లు పద్మసంధ్య, మహేశ్వరి, నారాయణమ్మ భరత్ భూషణ్, ఖాజా మైనోద్దీన్, కొండారెడ్డి, నవీన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మిషేక్, వసీం, సు జాత, సుల్తానా, మున్సిపల్ అధికారులు రమేష్ నాయక్, శ్యాం పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి పూజలు చేయాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో వనపర్తి జిల్లా కేంద్రం లోని రాములోరి దేవాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట జరుపుకుంటామని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతారాముల కల్యాణానికి ముందు వాల్మీకి విగ్రహానికి పూజ నిర్వహించాలని పేర్కొన్నారు. రాములవారి దేవాలయాల్లో వాల్మీకి విగ్రహం ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలుగు ప్రజలు భద్రా చల క్షేత్రంలో సీతారామ కల్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. శ్రీరామనవమి పండుగను భారతీ యులందరూ పరమ పవిత్ర దినంగా భావించి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా, పల్లె పల్లెల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం సంప్రదాయం.

హుమ్రా యాత్రికుడికి సన్మానం



కొత్తకోట : మున్సిపాలిటీ పరిదిలోని 15వ వార్డు యూత్ అధ్యక్షుడు ఎండీ సాధిక్ గురువారం హుమ్రా యాత్రలో భాగంగా పవిత్ర మక్కా మదీనాకు వెళ్తున్న సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవిత్ర హుమ్రా యాత్ర దిగ్విజయంగా విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇదిలాఉండగా యాత్రకు వెళ్లిన తర్వాత పవిత్ర మక్కా మదీనాలో తమ ప్రియతమ నేత ఎమ్మెల్యే మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని.. అదే మాదిరిగా సీఎం కేసీఆర్ పీఎం కావాలని పవిత్ర మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్ధన చేస్తానని 15వ వార్డు యూత్ అధ్యక్షుడు ఎండీ సాధిక్ చెప్పారు.

పట్టణంలో స్వచ్ఛ ర్యాలీ..



ఆత్మకూరు : పట్టణంలో బుధవారం స్వచ్ఛ వారోత్సవాల్లో (స్వచ్ఛ భారత్)లో భాగంగా స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మెప్మా కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ సంచులు వాడకుండా ఉండాలని, బట్ట సంచులు వాడాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, కమి షనర్ రమేష్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు ,మున్సిపల్ సిబ్బంది , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

వీపనగండ్ల : మహిళలు, గర్భిణీలు,బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మమ్మ సూచించారు. బుధవారం మండలంలోని తూముకుంట గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో మినిట్ మీద చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వంటల పోటీలు భర్తలతో చేయించడం, బరువు ఉన్న పిల్లలను సూచించి వారికి చిరుధాన్యాలు ఎంత అవసరమని ప్రోగ్రాంలో వివరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ..
జీపీ సహకారం అభినందనీయం

ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు స్థానిక గ్రామ పంచాయతీ తరపున పాఠశాలకు పలు రకాలుగా సహకారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తునందుకు పాఠశాల యాజమాన్యం తరపున గ్రామపంచాయతీ పెద్దలు, సర్పంచ్ శాంతమ్మ , సెక్రెటరీ సాయినాథ్‌ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయురాలు శ్వేత పాఠశాల చైర్మన్ చిన్ననర్సింలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదు : ఎమ్మెల్యే

కొత్తకోట : కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీ, రైతు బంధు, రైతు బీమా తీసుకున్న లబ్ధిదారులు ఓటేస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులకు డిపాజిట్ కూడా దక్కదని ఎ మ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలో రూ.50 లక్షలతో 12 కులసంఘాల భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తాపీ మేస్త్రీల సం ఘం, బైక్ మెకానిక్ సంఘం, ఆరోగ్య వాకింగ్ క్లబ్, కటిక సంఘం, రెడ్డి సంఘం, వివే కానంద ఆటోడ్రైవర్స్ సంఘం, ముస్లిం మైనార్టీ సంఘం, పోటో గ్రాఫర్స్ సం ఘం, ట్రాక్టర్స్ అసోసియేషన్, గుడ్ సిడ్ సొసైటీ సంఘం, బుడగజంగం సంఘం, ఎరుకలి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమిపూజ చేసి నట్లు తెలిపారు. పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్ర వేశ పెడు తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఒకటి కూడా లేవని అ న్నారు. మోడీకి ప్రజలు అంటే ప్రేమ లేదని అంబానీ, ఆదానిలంటేనే ఎక్కువ ప్రేమ ఉందని ఆరోపించారు. దేశాన్ని దోచిపె డుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి బీ ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడే రాజకీయం చేయాలి కానీ మిగతా సమయంలో అభివృద్ధి వైపు దృష్టి మళ్లించి అభివృద్ధి చేయాలని సూచించారు. అప్పుడే ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్, సిం గిల్ విండో అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశా ంత్, మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి, బాల నారాయణ, కో ఆప్షన్ స భ్యుడు మిషేక్,



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

పులిగుట్ట మైనింగ్ రద్దు చేయాలి..

మండలంలోని అమడబాకుల గ్రామంలోని పులిగుట్టను గ్రామస్తులకు చెందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని.. మైనింగ్ కాంట్రాక్టర్‌ను వెనక్కి పంపాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు లెటర్ ప్యాడ్ ద్వారా లేఖ రాసి అందజేశారు. అమడబాకుల గ్రామానికి పులిగుట్ట ఒక రక్షణ కవచంలా ఉందని.. ప్రస్తుతం పులిగట్టకు ఆనుకుని ఏనుగుంట రిజర్వాయర్ ఉందని.. ఈ రిజర్వాయర్ ద్వారా రెండు నియో జకవర్గాలకు పంటల సాగుకు నీరు అందుతుందని గుర్తు చేశారు. పులిగుట్టకు మరోవైపు మోడల్ స్కూల్.. కస్తూర్బా స్కూల్ కొనసాగుతుందని.. ఇంకొక వైపు విద్యుత్ సబ్‌స్టేషన్ ఉందని లేఖలో వివరించారు. గొర్రెలు పులిగుట్టపై మేస్తున్నాయని..దీని ద్వారా 1000 మంది ఉపాధి పొందుతున్నారని.. మరోవైపు ఏనుగుంట రిజర్వాయర్లో చేప పిల్లల పెంపకంతో మరో 500 మంది మత్స్య కార్మికుల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. అమడబాకుల గ్రామస్తులు పులిగుట్టను కో ల్పోతే.. పై అంశాలను తాను పక్షం రోజుల కితం పులిగుట్టను సందర్శించి స్వయ ంగా చూశానని..పై అంశాలను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్‌ను వెనక్కి పంపి అమడబాకుల గ్రామస్తులకు యథాస్థితిలో పులిగుట్టను అప్పజెప్పాలని ఎమ్మెల్యే కలె క్టర్‌కు లెటర్ అందజేయగా సానుకూలంగా స్పందించారు.కార్యక్ర మంలో జెడ్పీవైస్ చైర్మన్‌వామన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియంతృత్వ పరిపాలన దిశగా మోడీ అడుగులు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ



వనపర్తి : దేశంలో నియంతృత్వ పాలనవైపు బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ప్రతిఘటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ పిలుపునిచ్చారు. బుధవారం అబ్రహం అధ్యక్షతన వనపర్తి సీపీఐ కార్యాలయంలో జిల్లా విస్తృత సీపీఐ కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కింది కోర్టు శిక్ష వేసి అప్పీలుకు, నెల రోజుల సమయం ఇచ్చినా ఆగమేఘాల మీద ఎంపీ పదవి చేయడమే గాక, నివాసం కూడా ఖాళీ చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు. రాహుల్ కర్ణాటకలో విమర్శ చేస్తే గుజరాత్ కోర్టులో దావావేయటం, జడ్జ్ ఒక సంవత్సరం చాలదంటూ వ్యాఖ్యానిస్తూ రెండేళ్ల శిక్ష వేయటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఈ తీర్పు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రతిపక్ష పార్టీలపై కక్ష కట్టి సీబీఐ, ఈడీ కేసులతో చిన్నా భిన్నం చేసే ప్రయత్నం దుర్మార్గమన్నారు. నరేంద్ర మోడీ ఆదాని మధ్య బంధం ఏమిటో చెప్పాలన్న ప్రశ్నకు సమాధానం లేదన్నారు. ఆదానికి మోడీకి ఎన్నికల్లో ఆర్థిక బంధం ఉందన్నారు. .డొల్ల కంపెనీలతో దేశాన్ని కొల్లగొడుతున్న ఆదానికి, మోడీ ప్రభుత్వం యావత్తు మద్దతు ఇవ్వడం విచిత్రమన్నారు. రాష్ట్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు నిర్వహించే పాదయాత్రలలో ప్రజలకు విషయాలు వివరిస్తామన్నారు. జిల్లా నాయకులు అబ్రహం, మోష, కురుమయ్య, రవీందర్, మశప్ప,గోపాల్ ,రాబర్ట్ ,రమేష్ కుతుబ్, చర్మారెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాస్తారోకో ..



ఆత్మకూరు : మండలంలోని తూంపల్లి, కతేపల్లి, ఆరేపల్లి, తిపుడంపల్లి, గ్రామాల రైతులు బుధవారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ఎదుట సాగునీటి కోసం రాస్తారోకో నిర్వహించారు. జూరాల ప్రాజెక్టు నుంచి వివిధ కాల్వ ద్వారా విడుదలయ్యే నీరు పంటకు సక్రమంగా అందడం లేదని , వారబందీ పద్ధతి అని చెప్పి కేవలం రెండు,మూడు రోజులు మాత్రమే కాలువలకు నీరు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇదివరకు వేసిన వరిపైర్లు సరిగ్గా పెరగడం లేదని వాపోయారు. అక్కడక్కడ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరుస్తూ వరిమొక్కలను అధికారుల దగ్గర ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ , నాయకులు మద్దతు పలికి మాట్లాడుతూ ప్రధానంగా రైతులకు వారంలో నాలుగు రోజులు నీరు వదలాలని ఉన్నప్పటికీ అధికారులు రెండురోజులు ఇవ్వడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతులను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. ఇట్టి నీటి విషయమై సంబంధిత మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ద్వారా చర్చించి సాగు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు . సమస్య పరిష్కారం కాకుంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం, ఘోరవ్ చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై శనివారంలోపు సమస్యను ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారని పేర్కొన్నారు. శనివారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద మొత్తంలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం తాహసీల్దార్ సింధుజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తూమ్ పల్లి, సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నలగొండ శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాసరెడ్డి, రహమతుల్లా, గణేష్ ,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు కావు.. వీడ్కోలు సమావేశాలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జీఎంఆర్



కొత్తకోట : ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టి మళ్లించేందుకు విందు వినోదాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కానీ అవి ఆత్మీయ సమ్మేళనాలు కావు వీడ్కోలు సమావేశాలు అని మహబూబ్ నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఎద్దేవాచేశారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యే అల ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిన తీరుపై మండిపడ్డారు. మున్సిపాలిటీకి 30 పడకల ఆస్పత్రి, డిగ్రీ కాలేజ్, ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్ తీసుకువస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకూ అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఎమ్మెల్యే ఏ మొఖం పెట్టుకుని మున్సిపాలిటీలో తిరుగుతున్నారని ప్రశ్నించారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా తాము గడపగడపకు పర్యటిస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే అల పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. మోదీ పేరుతో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న వారిని వదిలి ప్రజల పక్షాన గళమెత్తిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం ప్రజాస్వామ్యానికే మాయ ని మచ్చ అన్నారు. ఇది బీజేపీ నియంతృత్వ పాలనకు పరాకాష్ట అని జీఎంఆర్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర, దేశ ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. భారత్‌జోడో యాత్రకు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభించిందని, దీనిని మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందన్నారు. దేశం కోసం తమ యావత్ ఆస్తులు అర్పించిన రాహుల్ గాంధీని ఇల్లు ఖాళీ చేయమనడం శోచనీయమన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబోయే రోజుల్లో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపగు ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణావర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల బాబాన్న, మాజీ సర్పంచ్ బాలస్వామి, మేస్త్రీ శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బోయేజ్, పీ. కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సలీం ఖాన్, సాయన్న గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ బాలరాజ్, అజ్జకొల్లు శ్రీనివాస్ యాదవ్, అతిక్, బంగారయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గుంత రమణ, కురుమూర్తి, కురుపయ్య, కృష్ణయ్య, మోహన్ రెడ్డి, బాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు ముస్తఫా, చిన్నచింత కుంట మండల కాంగ్రెస్ నాయకులు ఫర్దిపూర్ తెలుగు వెంకటేష్ పాల్గొన్నారు.

ఈత చెట్ల నరికివేతపై జిల్లా అధికారికి ఫిర్యాదు



పెబ్బేరు : మండలంలోని గుమ్మడంలో ఈత చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వివిధ పత్రికల్లో వచ్చిన దానికి స్పందిస్తూ బుధవారం జిల్లా కమిటీ గుమ్మడం గ్రామాన్ని సందర్శించారు. గతంలో కూడా కంబాలాపూర్‌లో ఆరు నెలల క్రితం దాదాపు 50 ఈత చెట్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఏదో క్రిమిసహాయక రసాయనాలతో చలి ఈత చెట్లను నాశనం చేసినట్లు పేర్కొన్నారు. ఆ ప్రదేశాన్ని తాహసీల్దార్ సుజాత, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓంకారు గ్రామాన్ని సందర్శించి .ఈత చెట్లను తొలగించిన ప్రదేశానికి జిల్లా కమిటీ గౌడ సంఘం సభ్యులు గ్రామానికి చేరుకొని గుమ్మడం గ్రామానికి చెందిన రాఘవేందర్ గౌడ్ గౌడ సభ్యులతో మాట్లాడుతూ ఈ చెట్లను తొలగి ంచిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి జిల్లాల్లో ఎక్కడ పునరావృతం కాకుండా ఎక్సైజ్ అధికారులు,పోలీసు అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అల్లాడి భగవంతు గౌడ్ ,రవీందర్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్ , వనపర్తి పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, శ్రీరంగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు యన్ వెంకటేష్ గౌడ్, పెబ్బేర్ మం డల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, గుమ్మడం సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

వీపనగండ్ల : మండలంలోని వల్లభాపురంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గుడి నిర్మాణానికి సహకరించిన గుడి నిర్వాహకులు మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, సర్పంచ్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ కల్యాణంలో పాల్గొనాలని కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఉంటాయని పేర్కొన్నారు.

ఏప్రిల్ 1న ఇంటర్వ్యూలు

వీపనగండ్ల : మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏప్రిల్ ఒకటో తేదీన ఉదయం11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కతలప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మూడు యూనిట్లకు 30 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు విధిగా సకాలంలో హాజరుకావాలని కోరారు.

వేధింపులు ఆపాలి



ఆత్మకూరు : జర్నలిస్టు కుటుంబంపై వేధింపులు ఆపాలని వనపర్తి జిల్లా జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అమరచింతకు చెందిన జర్నలిస్టు చిన్న కురుమన్న ఇంటి ముందర ఉన్న మూడు ఫీట్ల సొంత స్థలాన్ని రోడ్డుగా చిత్రీకరించి కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు., పట్టణంలోని నాలుగో వార్డులో 12 ఫీట్ల రహదారిని ఇరువైపులా కబ్జా చేసి ఇండ్లు, బాత్రూంలో నిర్మించుకున్న వ్యక్తులే జర్నలిస్టు కుర్మన్న పై తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వ్యక్తుల పట్ల చర్యలు తీసుకుని ఇండ్లను, బాత్రూంలను కూల్చివేయాలని, జర్నలిస్ట్ కురుమాన్న కు న్యాయం చేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజాను కోరారు. లేని పక్షంలో న్యాయం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఆందోళనకైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జిందే మురళి, తిరుమలేష్ ,మహిపాల్, శ్రీకాంత్, ప్రవీణ్ ,మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

హామీని అమలు చేయాలి : జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీని అమలు చేయాలలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ జాతికి రూ.250 కోట్ల రూపాయలు ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మలిదిశ ఉద్యమం ఉగ్రరూతలగుతున్న సమయంలో ఇక తెలంగాణ రాదేమో అనే ఆలోచనలో కాసోజు శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తా దగ్గర పెట్రోల్ పోసుకొని తెలంగాణ కొరకు ఆత్మబలిదానం చేసుకున్న వ్యక్తి , కానీ ఈరోజు ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబాలను విస్మరించిన తెలంగాణ ప్రభుత్వం విమర్శించిన వారికే మంత్రి పదవులులి ఇస్తూ తెలంగాణ కొరకు పోరాటాలు చేసిన విశ్వబ్రాహ్మణ జాతిని మరిచి, ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి విశ్వబ్రాహ్మణ జాతిలో ఉండే నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికీ ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు ఇవ్వాలన్నారు. స్వర్ణకారులకు సైతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, లేనిపక్షంలో త్వరలో రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ సత్యనారాయణ చారి, లింగమూర్తి ,ఆచారి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

టీడీపీ సభకు తరలిన నాయకులు

కొత్తకోట : తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలంలోని టీడీపీ తమ్ముళ్లు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ముందుగా చౌరస్తాలో టీడీపీ జెండాను ఆవిష్క రిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్కొండ యాదవ్, కొత్త కోట టౌన్ అధ్యక్షులుకృష్ణారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, మం డల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్ సాగర్, నాటు వెల్లి సాంబ నారాయణ నాయక్, కానాయపల్లి శ్రీనివాసులు, గోకరయ్య, శ్రీరాములు నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, టీడీపీ భాస్కర్, చంద్రమోహన్, బి కొండన్న, తిరుపతయ్య నాగరాజు, శ్రీనివాసులు, గోవింద్ పాల్గొన్నారు.





మహాసభలను జయప్రదం చేయండి

కందనూలు: రేపు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే దళితహక్కుల పోరాట సమితి ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండిలక్ష్మీపతి పిలుపునిచ్చారు. బుధవారం తాడూరు మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. మతోన్మాదుల ఆగడాలను అరికట్టడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనపోరాటాలను నిర్వహించుటలకు భవిష్యత్ కార్యచ రణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలో నిర్ణయాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడు శివశంకర్, చిన్నకుర్మయ్య, ఏ.చెన్నయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కందనూలు: చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పుర చైర్మన్‌కల్పన భాస్కర్ గౌడ్ అన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి మహిళా సంఘం సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పుర చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబురావులు మాట్లాడుతూ.. తడిచెత్త, పొడి చెత్త ప్రమాదకర వ్యర్థాలను వేరుచేసి మున్సిపాలిటీ సిబ్బంది ఆటోలలో వేయాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతపై అడుగులు వేసి నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి బట్ట సంచులను వాడాలని సూచించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయొద్దని తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞచేశారు. కౌన్సిలర్ శ్రీనివాసులు, ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ యాదయ్య, సానిటరి ఇన్స్పెక్టర్ మురళి, హెల్త్‌అసిస్టెంట్లు గణేష్, చెన్నకేశవులు, మెప్మా టీఎంసీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ సోఫియాపెర్విన్, మెప్మా సిబ్బంది పారిజాత, అలివేల, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ -కందనూలు

ఏప్రిల్ 3నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలను నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లుపూర్తయినట్లు కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి పదోతరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఈసారి 10572 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 60 రెగ్యులర్, ఒకటి ప్రైవేట్‌పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలియజేశారు. ఇందులో సీ కేటగిరి పరీక్షకేంద్రాలు 6ఉన్నాయని వాటికి సకాలంలో ప్రశ్నపత్రాలు చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సారి పదోతరగతి పరీక్షకు కేవలం 6పేపర్లు ఉంటాయని ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పరీక్షకేంద్రాల్లో సీసీ కెమెరాలఏర్పాటు, విద్యార్థులు సకాలంలో చేరుకు నే విధంగా రూట్ల వారీగా బస్సుల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పరీక్షాకేంద్రాల్లో తాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్స్, మరుగుదొడ్లు, అవసరమైన మేరకు ఫర్నీచర్లు వంటిఏర్పాట్లు చేయడం జరిగిం దన్నారు. విద్యార్థులు అనవసరపు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఉద యం 9గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. అడిషనల్ ఎస్పీరామేశ్వర్, డీఈవో గోవిందరాజులు, డీఎం ఆర్టీసీ ధరమ్‌సింగ్, పోస్టల్, విద్యుత్, వైద్య శాఖ నుంచి అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ- కల్వకుర్తి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీకి రాబోయే ఎన్నికలలో శ్రీరామరక్షగా ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వేపూరు గ్రామంలో బుధవారం కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్‌ఎంపీపీ కొండూరు గోవర్దన్, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ వెల్లువ

- అచ్చంపేట ఇన్‌చార్జి టి. మోపతయ్య

అచ్చంపేట: తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ వెల్లువెత్తుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.మోపతయ్య అన్నారు. పట్టణంలో బుధవారం ఉప్పునుంతల చౌరస్తాలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మోపతయ మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అనంతరం హైదరాబాద్ లోఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాశన్న, వెంకటరమణ, సత్యనారాయణ, మల్లేష్, సందూరి శ్రీనయ్య, శ్రీశైలం, నిరంజన్, అల్లాజి, పేపర్ తిరుపతయ్య, అంజి, హెూటల్ తిరుపతయ్య, శ్రీనివాస్ రెడ్డి, పాండు, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

పెంట్లవెల్లి : మండల పరిధిలోని జటప్రోల్‌లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజ కవర్గం అన్ని మండలాలలో, గ్రామాల్లో ప్రభుత్వసంక్షేమ పథకాలు అమలు కా వడం జరుగుతుందని, వ్యవసాయ రంగానికి 24గంటల కరెంటు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముభారక్, ఆసరాపెన్షన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలతోపాటు సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు, మన ఊరుమనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. గోప్లాపూర్ రైతులు కాల్వ లైనింగ్ చేయాలని కోరగా సాధ్యమైనంత తొందరగా లైనింగ్ పనులు చేసి రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యేతో పాటు, జటప్రోల్ సర్పంచ్ ఖాజా, ఎంపీపీఉమామహేశ్వరమ్మ మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, గోపాలపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కో -ఆప్షన్ మతిన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రాజేష్, సురేందర్‌గౌడ్, ఎంపీటీసీ సుమలత, బాలీశ్వరమ్మ, రమణయాదవ్ పాల్గొన్నారు.

రూ. 48 లక్షలకు పలికిన తైబజార్ వేలం

- మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్

అచ్చంపేట రూరల్: పశువులు, మేకల, గొర్రెల సంత వేలం అత్యధికంగా రూ. 48 లక్షల 25 వేల రూపాయలకు పలికిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నా రు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తైబజార్, పశువుల సంత వేలాన్ని నిర్వ హించగా వేలంలో పాల్గొన్న 14మందిలో పశువుల సంత వేలాన్ని డి. సతీష్ అత్యధికంగా రూ. 48 లక్షల 25 వేలకు దక్కించుకోగా, తైబజార్ వేలాన్ని కే. ఆంజనేయులు రూ. 8 లక్షల 60వేలకు వేలాన్ని దక్కించుకున్నారని తెలిపారు. పురపాలక సంఘం అభివృద్ధిలో తన శాయాశక్తుల శ్రమిస్తున్న చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్‌ను డిపాజిట్‌దారులు, కౌన్సిలర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.బలరాం నాయక్, వార్డు కౌన్సిలర్లు సుంకరి బాలరాజు, తగరం శ్రీను, బాబా, రమేశ్‌రావు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రికి సదుపాయాలు కల్పించేందుకు కృషి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూలు



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ అక్కడ వైద్య సిబ్బంది, ఆసుపత్రికి వచ్చే రోగులకు కలుగుతున్న అసౌకర్యాలపై ఆరాతీశారు. దాదాపు రెండుగంటల పాటు ఆస్పత్రి మొత్తం కలియతిరుగుతూ ప్రభుత్వ ఆస్పత్రిని మెడికల్ కళాశాలకు అప్పగించినందున రోగులకు అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, కానీ ఆస్పత్రి భవనంలో ఇంకా కొన్ని విభాగాలకు సరైన వసతులు లేవని, విషయాన్ని కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రతి సోమవారం, బుధవారం గర్భిణులు ఎఎన్‌సీచెకప్‌కు అధిక సంఖ్యలో రావడం, లేబొరేటరీ పరీక్షలు, ప్రసవాలు సంఖ్యపెరగడం, క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డుల్లో రోగుల సంఖ్య పెరగడంతో స్థలాభావం వంటివి పరిశీలించారు. ఆర్ఎంవోలు, స్టాఫ్‌నర్స్‌లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సరిపడ నర్సింగ్ స్టేషన్లు లెవని, డ్రెస్ మార్చుకునే గదులు, నర్సింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చిన్న పిల్లలకు టీకాలు ఇచ్చే ముందు భాగంలోనే ఎక్సరే రూమ్ ఉండటం పక్కనే స్కానింగ్‌రూమ్ వంటివి ఉండటం ఇబ్బందికరమని కలెక్టర్ గ్రహించారు. ఎక్సరే గది మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. అదే విధంగా ఎన్ని కౌంటర్లు అవసరం ఉన్నాయి, నర్సింగ్ సెంటర్లు ఎన్ని ఎక్కడెక్కడ కావాలి, ఎన్ని బీరువాలు కావాలి అనే పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. వచ్చే రోగులకు మాత్రం పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. అసిస్టెంట్ సూపరిండెంట్ డా. సూర్యనారాయణ, డీసీహెచ్ డా రమేష్‌చంద్ర, ఆర్ఎంవోలు డా దశరథం, డా బలరాం, డా అజీమ్ ఇతర వైద్యసిబ్బంది ఉన్నారు.

నిరుపేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



తెలకపల్లి: నాగర్ కర్నూల్ నియోజకవర్గ నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్నవారు స్థానిక నెహ్రూ చౌరస్తాలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, అదేవిధంగా మండలంలోని నిరుపేద మహిళలకు ఎంజే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 53 కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ రఘునందన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ ఎం యాదయ్య, మండల కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపీటీసీలు ఆర్ రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, తాసిల్దార్ తబితారాణి పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 2 లక్షలు అందజేత..

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి బుధవారం రూ. 2 లక్షల విరాళం అందజేశారు. గతంలో గ్రామానికి విచ్చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి యాదవ కులస్తుల ఆరాధ్య దేవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణానికి విరాళం చెక్కును ఆలయం నిర్వాహకులకు అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు తరగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. ఆలయ నిర్వాహకులు చైర్మన్ రాఘవేందర్ రెడ్డిని



పూలమాలలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ మల్లేష్ యాదవ్, జగన్ సురేష్ ,తిరుగుడు రాజుయాదవ్ , కట్ల వెంకటేష్, నిరంజన్, శ్రీనుతోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

తిమ్మాజిపేట : మండలంలోని గోరిట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మండలానికి ఆదర్శవంతులుగా నిలవాలన్నారు అలాగే తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ అనుకున్న గోల్ సాధించాలని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంగం కార్యదర్శి జుట్టు ఉత్తరయ్య పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లను, పెన్నులు, కంబాక్స్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నిరంజన్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

వెల్దండ: మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మైక్రో బయాలజీ లోపరిశోధకుడిగా పనిచేసి రాష్ట్ర గవర్నర్ తమిళ సై చేత ప్రశంసలు పొంది గోల్డ్ మెడల్ సాధించిన ధూళ్ల సందీప్ ను మాదిగల ఐక్య వేదిక నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక నాయకులు గుద్దటి ప్రభాకర్, తక్కళ్ళపల్లి శేఖర్, పోలే రాజు, కొయ్యల పుల్లయ్య,తలారి జంగయ్య,పోలే చంద్ర శేఖర్,కొమ్ము అంజయ్య, పోలే అశోక్, దూళ్ళ పెద్దయ్య శ్రీను, నారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత..

వెల్దండ: ముఖ్య మంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని నారాయణ పూర్ సర్పంచ్ అంజి నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బాణావత్ కంలీకి మంజూరైన రూ.17,500 చెక్కును సర్పంచ్ అంజినాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డుమెంబర్ నరేష్, సురేందర్, సురేష్, గ్రామ అధ్యక్షుడు తరాసింగ్, రెడ్యానాయక్, మాస్టర్ శ్రీను, హన్మంతు, లగ్పతి, ఉపేందర్, రమేష్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

తిమ్మాజీపేట: మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన శివలింగం మంగళవారం అకస్మా త్తుగా మృతి చెందాడు. అతడికి భార్య ముగ్గురు పిల్లలు అనాథలుగా ఉండడంతో విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2003 పదోతరగతి బ్యాచ్‌కి చెందిన తోటిబాల్య మిత్రులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో బాల్యమిత్రులు రమేష్‌నాయక్, తిరుపతయ్య, పరశురాం, శ్రీనివాస్, బాలస్వామి, రాజు, రమేష్ ఉన్నారు.

గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతా..

వెల్దండ: చెరుకూరు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని సర్పంచ్ రేవతి రాజశేఖర్, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెరుకూరులో రూ. 10లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం , సీసీరోడ్లు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. వార్డుసభ్యులు భీమరాజ్, సత్యమ్మ లాలయ్య, చంద్రమౌళి, గ్రామ పెద్దలు చంద్రయ్య, వెంకటయ్య, వెంకటయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలి: ఎమ్మెల్యే

బల్మూరు: మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో నిర్వహించిన బీఆర్ ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. ముఖ్య కార్యకర్తలు పార్టీకోసం పట్టుదలతో కృషిచేయాలని, అప్పుడే పార్టీపై ప్రజలలో విశ్వాసం ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీపీ వేనేపల్లి అరుణనర్సింగరావు, సర్పంచ్ రేవతిలింగస్వామి పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

కోడేరు: పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలోని తణుకు మండలం ముద్దాపురం గ్రామ స్కూల్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సోమవా రం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తలను ధ్వంసం చేశారని, అట్టి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిసోమనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకే రక్షణ ఇవ్వలేని ప్రభుత్వాలు సామాన్య ప్రజానీకా నికి ఏ విధంగా రక్షణ కల్పిస్తారని అన్నారు.

31న ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో మండల టిఆర్ఎస్ కుటుంబీకుల సతీసమేత సమ్మేళనాన్ని ఈ నెల 31 శనివారం ఉదయం 10 గంటల నిర్వహి స్తున్నట్లు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నిన్నేపల్లి గణేష్‌రావు బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వస్తున్నారని ఆయన తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి సివి రామన్ రాష్ట్ర ఒలంపియాడ్ ల్లో జిల్లాస్థాయి మొదటి రెండవ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేంద్రరావు బుధవారం రాత్రి తెలిపారు. 9వ తరగతికి చెందిన శ్రీ వర్షిని జిల్లాస్థాయి మొదటి ర్యాంకు, ఎనిమిదో తరగతికి చెందిన ప్రపుణ్య జిల్లా సాయి రెండు ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంఈవో

తెలకపల్లి : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని మం డల విద్యాధి కారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు బుధవారం మండల కేంద్రం లోని కేకేరెడ్డి పాఠశాలలో కల్చరల్ పేస్ట్ సందర్భంగా విద్యార్థుల కు శివగంగా ఫంక్షన్ హాల్ సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి పేరిని, కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. పాఠశాల అధ్యక్షుడు కే లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సి పల్స్ బాలు, ఉపాధ్యాయులు పాషా, వాసు, అనిత, కార్తీక్ పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరుడిగా ఎదగాలి

పెద్దకొత్తపల్లి: నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి భారతదేశం గౌరవ ప్రతిష్టలు పెంచాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డి బాలస్వామి క్లాస్ మెంట్ ల బుక్ కొల్లాపూర్ టీచర్ సుబ్బయ్యలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెన్న చర్లలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.. విద్యార్థిని, విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ సూచించారు. అదేవిధంగా క్లాస్‌మేట్ క్లబ్ కొల్లాపూర్ అధ్వరంలో టీచర్ సుబ్బయ్య విద్యా ర్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డి .చిన్నబాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ భీరంభాస్కర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులురాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ చిరంజీవి, వైస్ చైర్మన్, స్కూల్ కో -ఆప్షన్ మెంబర్ తిరుపతయ్య పాల్గొన్నారు.

ముస్లింలకు ఐక్యత ఖర్జూర కానుక..

వెల్దండ: మండల పరిధిలోని లింగారెడ్డిపల్లిలోని రంజాన్ పర్వదిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఖర్జూర పండ్లను కనుక అందించారు. దర్బంగా ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాదరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, ముస్లిం జంగీర్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రక్తహీనత నివారణ: ఎంపీపీ

నవతెలంగాణ- తెలకపల్లి

చిరుధాన్యాలతో పోషక విలువలతోపాటు గర్భిణులు, కిశోర బాలికలకు చిరుధాన్యాల ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం మండల పోషణస్థాయి సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మధు ఇన్చార్జి ఎంపీడీవో భాస్కర్, ఎమ్మార్వో తబితారాణి, ఏపీఎం నిరంజన్, హెల్త్ సూపర్వైజర్ వజ్రమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ, ఎంపీటీసీలు రమేష్‌లక్ష్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మధు మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలకు, చిన్నపిల్లలకు రక్తహీనత ఉన్నందువలన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని రాగులు కొర్రలు, సామలు అండ్రుకొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు, ఊదలు వీటిని చిరుధాన్యాలని వీటిలో ప్రోటీన్స్ ఫైబర్ ఎక్కువగా ఉంటుందని ప్యాట్స్ తక్కువగా ఉంటుందని, ఈజీగా డైజేషన్ అవుతుందని డయాబెటిస్ వారు ఎక్కువగా తినాలని అన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ ఆరోగ్యవంతమైన భారత దేశ మార్చాలని తెలియజేశారు. గర్భి ణులు, బాలింతలు, కిషోర్‌బాలికలు, అంగన్వాడీటీచర్లు చంద్రకళ, అక్సరిరాధా, ప్రభావతమ్మ, సుకన్య జహీరాబాద్ విద్యావతి, జ్యోతి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటిపరీక్షలు చేయించుకోవాని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరారు. బుధవారం మండల పరిధిలోని రంగాపూర్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచి లోక్యనాయక్, ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్‌లతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతబాయి, సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు రాజేశ్వ ర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పర్వతాలు ముదిరాజ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బల్మూరు: మండల పరిధిలోని పోలిశెట్టి పల్లిలో కంటివెలుగు రెండోవిడత కార్యక్ర మాన్ని ఎంపీపీ శ్రీమతి వేనేపల్లి అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నాయకులు జబ్బుఎల్లయ్య, గుఱ్రపు మల్లేష్, పలగొర్ల తిరుపతయ్య, గంట్ల సురేష్, సాయిలు, రాము, కురాకుల సురేందర్, పిల్లి బాలరాజు, కార్తీక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధనరాజు పాల్గొన్నారు.

నేడు శ్రీరాముడి కళ్యాణోత్సవం

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేకపూజలు, కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమైనట్లు రామలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆలయంలో మంగళవారం రాత్రి మత్య సంగ్రాణం, అంకురార్పణ కార్యక్రమాన్ని వేదబ్రాహ్మనులచే శాస్త్రోక్తంగా ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం బజారు అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా నిర్వహించి అనంతరం ఎంపిక చేసిన మహిళా భక్తులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగానేడు రాంనగర్ కాలనీలో శ్రీ సీతారా మచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం అభిజి త్‌లగ్నం పుష్యమి నక్షత్ర యుక్తంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించను న్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాలు



నవతెలంగాణ- మిడ్జిల్

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా (పోషణ పక్షం) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలం లోని దోనూర్, వస్పూల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు కల్పన, సావిత్రి కిషోరబాలికలు, గర్భిణులకు చిరుధాన్యాలు వాటి యొక్క పోషక విలువల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శషంక్ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన అహారం, జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కల్పన, సావిత్రి, ఏఎన్ఎం పారిజాత, అంగన్వాడీటీచర్లు బాలీశ్వరమ్మ, ఈశ్వరమ్మ, రంగమ్మ పాల్గొన్నారు.

కోడేరు : పోషణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైలారం గ్రామపంచా యతీలలో ఆయాతండాల అంగన్వాడీ టీచర్లు పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషణపై వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను అంద జేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూ పర్వైజర్ భాగ్యలక్ష్మి, హెచ్ఎం ఆంజనేయులు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, చంద్రమ్మ, ధర్మావతి తదితరులు ఉన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కోడేరు: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా విష్కరణ నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ వేదికనిచ్చిన ఏకైక పార్టీ తెలు గుదేశం పార్టీ అని ఆయన అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ వీడిన నాయకులు మళ్లీ టీడీపీ బలోపేతానికి తిరిగి రావాలని, టీడీపీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వి హరీష్, జనం పల్లి ఎర్రోళ్ల చెన్నయ్య, పెద్దపల్లి లక్ష్మణ్, రాములు, పర్వతాలు, సంజన్న, శంకర్ పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలో టీడీపీ 41వ ఆవిర్భదినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీపురం చౌరస్తాలో జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కట్‌చేసి అనంతరం జెండా ఆవిష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సహాయక కార్యదర్శి డి బాలకృష్ణ, మాజీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ జాఫర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాం, శివ, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజలే కొరివి పెడతారు..

కొల్లాపూర్: దేశానికి ఎంతోచేసిన రాహుల్‌గాంధీ కుటుంబం రాహుల్‌పై వేసిన అనర్హత వేటు రాజ్యాంగాన్ని దుర్వినియోగపరచడమే అని కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, ఏఐసీసీ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్ తమిళనాడు ఇంచార్జ్ డాక్టర్ కేతూరి వెంకటేష్ మండిపడ్డారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో రాహుల్‌గాంధీపై పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసనగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామ్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాస్వామ్య పరిరక్షణ సత్యాగ్రహ దీక్షలో నియో జకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి,భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు. దేశఐక్యత- ప్రజాస్వామ్య పరిరక్షణకోసం రాహుల్ భారత్ జోడోయాత్ర చేపట్టడంతో వచ్చిన ప్రజా ఆమోదాన్ని జీర్ణించుకోలేకనే వయనాడ్ పార్లమెం ట్ సభ్యులుగా ఉన్న వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు సెక్రటరీ ప్రకటిం చడం అనేది బీజేపీ చేస్తున్న కుట్ర. అన్నారు. నాయకుడు రాహుల్ గాంధీ ప్రభుత్వా బంగ్లాను ఖాళీ చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాముయాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిదెలరాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్:

మండలం ఐనోల్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 50మంది విద్యార్థులకు ఐనోల్‌గ్రామం, శివారుతండాకువాసి శ్రీకాంత్‌నాయక్ తను చదువుకున్న ఐనోల్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ప్యాడ్, స్కేలు, రబ్బరు, పెన్ను, పెన్సిల్, జూమర్, బహుకరించి పాఠశాలలో 50 మంది వి ద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్‌ను శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్య శ్రీనివాస్‌గౌడ్, మాల్యా, పెంట్యానాయక్, రమేష, ఆనంద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట టౌన్ : జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి ప్రహరీ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న మురుగు కాలువల నిర్మాణ పనులు తొందరగా పూర్తిచేయాలని, మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని అన్నారు. వార్డులలో కిటికీలను మరమ్మతులు చేయించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విశ్రాంతి కై షెడ్యూల్ను ఏర్పాటు చేయాలని రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేటట్లు తగుచర్యలు చేపట్టాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ఆసుపత్రి సూపర్డెంట్ రంజిత్ కుమార్, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ కార్యాలయం తనిఖీ

నారాయణపేట టౌన్ : పట్టణ శివారు సింగారం క్రాస్ రోడ్ దగ్గర ఉన్న జిల్లా వైద్య శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ కోయా శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించు కోవాలని, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు ఇవ్వాలన్నారు. కంటివెలుగు అద్దాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన అద్దాలు పంపిణీ చేసిన అద్దాల వివరాలు వైద్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు ,ఇంటర్మీడియట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా ఐ డీఓ సి సమావేశం హాలు నుంచి కలెక్టర్ డాక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఉన్నతాధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల600 పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహి స్తున్నామ ని తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలి పారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండా లని పేర్కొ న్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధికశ్రద్ధ వహించాలని ఆదేశించారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహి స్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ bse.telangana.gov.inలో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవా లని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఉన్న 11 పరీక్షలను ప్రస్తుతం 6 పరీక్షలకు కుదించామని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 7,053 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 36



కేంద్రాలుఏర్పాటు చేశామని, పోలిస్ స్టేషన్ కు దూరంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు కోసం రూట్లను గుర్తించామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీ లకు, మున్సిపాలిటీలకు అప్పగించామని అన్నారు.10వ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు జరిగే పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12. 45 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు 36, డిపార్ట్మెంట్ల అధికారులు 36, ఇన్విజిలేటర్లు 450, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పరీక్షలను పర్యవేక్షిస్తారని తెలిపారు.144సెక్షన్ అమలు, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం ఆశాలు అందుబాటులో ఉండాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలని డిఎంహెచ్వో కు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ముందే హాజరు అయ్యేలా చూడాలని వారిని క్షుణ్ణంగా తనకి చేసి పరీక్షా కేంద్రంలోకి వదలాలన్నారు. ఆర్టీసీ వారు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్పీ రక్షిత కే మూర్తి, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్. డీ. ఓ. పద్మావతి,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, పోస్టల్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

- జిల్లావ్యాప్తంగా ఆలయాల ముస్తాబు
పందిళ్లు, మండపాల ఏర్పాటు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



నవ తెలంగాణ-నర్వ

ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్లపక్షం నవమి నాడు శ్రీరాముడు జన్మిం చిన రోజునే దేశవ్యాప్తంగా శ్రీరామనవమి పండగను నిర్వహిస్తారు. రావణుడ్ని తిరిగి అయోధ్యకు చేరుకున్న రోజు ఇదే. సీతారాముల కల్యాణాన్ని నవమిరోజునే నిర్వహిస్తారు. మరుసటిరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరుగుతుంది. శ్రీరామ నవమి పురస్కరించుకుని గ్రామాల్లోని శ్రీరామాలయాలను, ఇతర ఆల యాలను రంగురంగు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయాల్లో రెండురోజులుగా వివిధ కార్యక్రమాలతో పాటు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాల తయారీ చేపట్టారు. శ్రీరామనవమికి ముస్తాబైన ఆలయాలు అఖిలాండకోటి బ్రహ్మాం డనాయకుడు శ్రీరామ చంద్రుడి కల్యాణం సందర్భంగా రామాలయాలను ముస్తాబుచేశారు.మండల కేంద్రంలోని రామాలయంతోపాటు మండలపరిధి రాయికోడ్, పాతర్చేడ్, ఉందేకోడ్ లంకాల, రాంపూర్, యాంకీ, జంగంరెడ్డిపల్లి, పెద్దకడుమూర్, కళ్వాల్గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాలను అందంగా అలంకరించారు. గురువారం సీతారాముల కల్యాణఉత్సవాలను వైభవంగా నిర్వహిం చనున్నారు. మండల కేంద్రంలోని రామాలయాన్ని సుందరంగా ముస్తాబు చేశా రు. సీతారాముల కల్యాణానికి భక్తులు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహ కులు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

మల్దకల్: మండలంలోని తాటికుంటలోని పట్టాభి సీతా రామస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీసభ్యులు, వేద పండితులు రమేషా చార్యులు, వారి బృందం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూజ నిర్వహిం చనున్నారు. గ్రామా నికి చెందిన బుడ్డా రామన్న గోపాల్గౌడ్ రూ. 6 లక్షలతో రథాన్ని చేయించి సీతారాముల వారికి సమర్పించాడు. 29న ధ్వజారోహణం, అభిషేకం, సాయంత్రం పల్లకిసేవ దశమి కట్టవరకు ఉండును, తదుపరి తీర్థప్రసాదాల వితరణ, 30న సీతారామస్వామివారి కల్యాణం, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ, సాయంత్రం 4గంటల నుంచి రథోత్సవం, 31 స్వామివారికి అభిషేకం, ధ్వజారోహణం, చక్ర స్నానంతో ఉత్సవాలు ముగిస్తాయి. 30న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహి స్తున్న కల్యాణ మహోత్సవం, రథోత్సవం సందర్భంగా తాటికుంట గ్రామప్రజలు, మండల, జిల్లా ప్రజలు పాల్గొని కల్యాణ రథోత్సవాన్ని జయప్రదం ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

కూరగాయల విక్రయానికి అనుమతులివ్వాలి

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో, రైతు బజార్లో ఎప్పటి మాదిరిగా కూరగాయలను అమ్ముకోవడానికి అనుమతులు ఇవ్వాలని మహిళలు కోరారు. నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయలు అమ్ముకోవాలని మున్సిపల్ అధికారులు మాపై హుకుం జారీ చేయుచున్నారని మహిళలు వాపోయారు. మేము గత వారం రోజుల నుంచి నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయల వ్యాపారానికి వెళ్లినాం అక్కడ మా వ్యాపారాలు కొనసాగడం లేదన్నారు. మేము పెట్టుబడి పెట్టిన కూరగాయలకు డబ్బులురాక జీవనోపాధి గడవ డం చాలా ఇబ్బందికరంగా ఉందని, తమ కుటుంబం పిల్లలు రోడ్డుపై పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము వారం రోజుల నుంచి నష్టాల పాలయ్యాం. సంబంధిత మున్సిపల్ అధికారులు మాకు యధావిధిగా ఇదివరకు విక్రయించే ప్రదేశంలోనే కూరగాయలు అమ్ముకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరుచున్నాము. లేనిచో తమ బతుకులు ఆగమ్య గోచరంగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణానికి దూరంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్కుప్రజలు కూరగాయలు కొనడానికి ఇష్టం చూపడం లేదన్నారు. సంబంధిత అధికారులు తమకు కూరగాయల మార్కెట్ దగ్గరనే స్థలం కేటాయించినచో అదే స్థలంలో కూరగాయలు విక్రయిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



గట్టు : మండలంలోని మాచర్లలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ పీజీ సిద్ధి రామప్ప ఆధ్వర్యంలోని 71 మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పరీక్ష సమయంలోనే టీవీలకు మొబైల్ లకు దూరంగా ఉండా లని అన్నారు.ఆయనతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, యువకులు పేపర్ నరసింహులు గౌడ్ ,హమాలీ నర్సిం లు, ఉపాధ్యాయులు రఘు, రేణుక , రఘు, చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం కోసమే పాదయాత్ర

- గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : ఆత్మగౌరవం నిలబెట్టుకోవడం కోసం, నడిగడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసమే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.13వ రోజు ధరూర్ మండలంలోని పార్చర్ల, సోంపురం, మన్నాపురం, ధరూర్, బూరెడ్డిపల్లి, ఓబుల్లోనిపల్లి, మార్లబీడు, ర్యాలంపాడు గ్రామాల మీదుగా ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. మన్నాపురం ధరూర్,బూరెడ్డిపల్లి, మార్లబీడు,ర్యాలంపాడు గ్రామాలలో గ్రామ ప్రజలు గొంగళ్ల రంజిత్ కుమార్కి వీరతిలకం దిద్ది పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ పాలకులు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా పేద వర్గాలకు న్యాయం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. బహుజన నాయకత్వాన్ని బలపరచడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అర్హులైన వారికి కచ్చితంగా పేదలకు అందాల్సిన పథకాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, అవనిశ్రీ, పరుషరాముడు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు, కార్యదర్శిరాము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప,కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి,భీమన్ గౌడ్, రాము, హనుమంతు రెడ్డి, దస్తగిరి గౌడ్,గట్టు మండల అధ్యక్షుడు బలరాం, తదితరులు పాల్గొన్నారు.



అనేక సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే





నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఇడ్లూర్ లోని శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. నియోజవర్గంలో ప్రజలకు దృష్టి లో ఉంచుకొని అభివృద్ధి పనులు చేయటం జరిగిందని. రాబోయే రోజులు మరింత అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకమై మరోసారి తమ సత్తాను చాటడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో వచ్చిన వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో అందరి అభిప్రాయాలు తెలుసుకొని వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు దీనికి ముందు ముఖ్యమంత్రి సందేశం ను నిలుగుర్తి గ్రామ ప్రజా ప్రతినిధి చదివి వినిపించారు. బిజ్వర్ కొత్తపల్లి గ్రామాల నుండి ఇతర పార్టీ కార్యకర్తలు యువ కులు, బీఆర్ఎస్ పార్టీలు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దేవర మల్లప్ప, జెడ్పీటీసీ అశోక్ గౌడ్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి వైస్ ఎంపీపీ ఎలా గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కో ఆప్షన్ నెంబర్ శబ్బు, వివిధ గ్రామాల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి నాగిరెడ్డి శివ రామరాజు హి బా దుల్ రెహ్మాన్ కృష్ణ మీనన్. పొర్ల రహీం ఎస్ ఎం షకీల్ అనిల్ రెడ్డి , శివరాములు, సురేష్, సమృద్ధి, సామి, నాసిర్ ఖాన్, జయప్రకాశ్ రెడ్డి , ఎల్లప్ప,భాస్కర్రెడ్డి,ఆసిఫ్తో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం


అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్లో మత్స్య సహకార సంఘం భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలకు ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మత్స్య సహకార సంఘం నాయకులు శివరామరాజు, బీఆర్ఎస్ నాయకులు జగదీష్గౌడ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వం పనిచేస్తుంది

ప్రభుత్వం పేదల అభివృద్ధి తో పాటు ఆరోగ్య సంరక్షణ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని కొల్లూర్ గ్రామంలో ఉచిత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కంటి వెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం : డీఎస్పీ

మక్తల్ : మండల కేంద్రంలోని కేశవ నగర్ కాలనీలో సాయంత్రం 4 గంటల నుంచి 06 గంటల వరకు సీఐ సీతయ్య ఆధ్వర్యంలో సీఐ లు 02, ఎస్ఐ -07, ఏఎస్ఐ -04, హెచ్సీలు 4, పీసీలు 40, స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 60లి మంది పోలీసు అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మొత్తం 07 పార్టీలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి 120 ఇళ్లను సోదాలు నిర్వహించారు.సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూయించి తమ తీసుకపో వాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల



దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి గారు తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ లు సీతయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు పర్వతాలు, రాములు, విక్రమ్, విజయ భాస్కర్, నరేందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ టీడీపీ కార్యాలయ ఆవరణలో బుధవారం టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ మిత్ర యాదవ్, పట్టణ అధ్యక్షులు గంటనోళ్ల గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ఏర్పడిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని టిడిపి మహబూబ్ నగర్ నియోజకవర్గ నాయకులు దామరగిద్ద మండలం కందేన్ పల్లి ఉపసర్పంచ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు. 2 రూపాయలకు కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు. అనంతరం హైదరాబాదులో జరిగే ఆవిర్భావ వేడుకలకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మొగులప్ప, వీరన్న గౌడ్ ,రంగయ్య, బసవరాజ్ ,అంజిలప్ప ,వెంకటప్ప, రాజప్ప ,వెంకటప్ప, నారాయణపేట నుండి భాస్కర్ రెడ్డి, జి. శివకుమార్, మంగలి గోపి, శ్రీకాంత్ భోగం, బాలాజీ యాదవ్, సత్యనారాయణ గౌడ్ ,బన్నప్ప, బాలచందర్, పాషా, కిష్టప్ప ,తదితరులు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులకు శిక్షణ ..



మఖ్తల్ : నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ నియోజకవర్గం లో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్, జై మఖ్తల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 44 ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి విద్యార్థులకు పూర్తిగా సాఫ్ట్వేర్ ఉద్యోగులచే అవగాహన కల్పించడంతో పాటు ఒత్తిడిని జయించి పరీక్షల్లో ఉన్నతంగా రాణించేలా తర్ఫీదు ఇచ్చారు. గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని దాదాపు 100 మంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులతో మమేకమై వారికి ఓరియంటేషన్ ప్రోగ్రాం పై శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు చేపట్టిన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ హర్ష ప్రశంసించారు. రమ్య శర్మ, అభిలాష్ రంగినేని, రోహిత్ సాయిరాం దాస్ పల్లి, పూజ బండారి తదితరులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్న మహమ్మద్ ఇలియాజ్, వర్షిత, మేఘన, రాణా ప్రతాప్, వినయ్ తూము తదితరులకు సందీప్ కుమార్ మఖ్తల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రేపు ఇంటర్వ్యూలు

ఊట్కూర్ : మండలంలో మైనార్టీ కార్పొరేషన్ కింద రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కాళప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 7 యూ నిట్లగాను 120 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్హత, ఆదాయం కులం ఆధార్ కార్డు తో ఇంటర్వ్యూకు హాజ రు కావాలని సూచించారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్కు వినతి



ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామ పంచ మజీద్ కు సంబంధించిన ఓజు.తారక్ ఖానా. నూతన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ కు వినతిపత్రం అందజేసినట్లు చిన్నపొర్ల గ్రామ ముస్లింలు బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన అనుకూలంగా స్పందిం చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మజీద్ న్యాయ బే సదర్ దయ్యల్ కాసిమ్ ఎస్ఎంషకీల్ ఈర్షత్ అత్తవుల్లా.బందే నమాజ్ కౌసర్ సల్మాన్ ఉన్నారు.

అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలి



ఊట్కూర్ : గ్రామాలలో అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఊట్కూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎల్లయ్య , ఈసీ శ్రీనివాస్ , టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే.. బహుజన రాజ్యాధికార యాత్ర



అలంపూర్ : ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర నిర్వహిస్తున్నారని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్ నందు ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బీఎస్పీ చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర 300 రోజులకు చేరుకుందని, నేటి నుండి అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, రాజోలి, ఇటిక్యాల, అయిజ మండలాలోని అన్ని గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. బహుజన రాజాధికార యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి కనకం బాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామిని సుంకన్న, అలంపూర్ మండల అధ్యక్షులు నాగరాజు, సంతోష్ నగర్ బూత్ అధ్యక్షులు సుధాకర్, లింగానవాయి బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, బుక్కపుర్ బూత్ అధ్యక్షులు రమేష్ , మైనారిటీ నాయకులు ఉబేద్, బీఎస్పీ బూత్ కమిటీ నాయకులు దేవరపోగు బాబు, శ్రీకాంత్, సునీల్, రవి రాజ్, రేపల్లె రమేష్, ప్రకాశం, మద్దిలేటి, బుచ్చన్న పాల్గొన్నారు.

నేటినుంచి పనులు ప్రారంభిస్తా : వర్కటం

మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో గల రూ. 75 వేలతో హిటాచి ద్వారా కాలువలో పేరుకపోయిన ఆపు ఇతరతర మొక్కలను తొలగించుట పనులకు రేపటి నుంచి పనులు మొదలు సంఘంబండ బీమా ప్రాజెక్ట్ క్రింది భాగం కాల్వ పెద్ద కాలువలో మొలసిన చెట్లను , మొక్కలను, ఆపును ఇతరత్రా చెట్ల తొలగిస్తానని చెప్పారు. నేరడుగం, వర్కూర్, నేరడగం దొడ్డి, తాళం కేరి, కొత్తపల్లి గ్రామాల రైతులకు కాలువ నీళ్ల అందక వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని ప్రజా ప్రతినిధులకు తెలిపిన పట్టించుకో వడం లేదని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సంఘటనపై మక్తల్ బీఆర్ఎస్ నేతచ, వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్రెడ్డికి విషయం తెలపగా వెంటనే వర్కటం స్పందించి త్వరగాతిగా స్పాట్ కు వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని కాల్వలో పెరిగిన మొక్కలను తొలగించుటకు రేపటినుంచి పనులు మొదలుపెట్టి నాలుగు గ్రా మాల రైతులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు, రైతులు చాలా సం తోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘు, తాయప్ప, హను మంతు, నాగరాజు, అశోక్ గౌడ్, లియాకత్ అలీ, శ్రీను, కృష్ణయ్య, బాలప్ప, నరసింహులు, శంకరప్ప, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కంపెనీల వ్యవసాయం తరిమేద్దాం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో కార్పొరేట్ కంపెనీల వ్యవసాయాన్ని తరిమేసి సాంప్రదాయ సేద్య వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దామ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అన్నారు. బుధవారం వ్యవసాయ కూలీల దినోత్సవం పురస్కరించుకొని తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. కార్పోరేట్ కంపెనీల వ్యవసాయం వల్ల మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని గుర్తు చేశారు రసాయనాల మందులను వాడడం బందు చేసుకుందామని సేద్యప్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రతిదార్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



నర్సరీపై శ్రద్ధ వహించాలి: ఎంపీడీవో

నవతెలంగాణ- మహమ్మదాబాద్



గ్రామాల్లో నర్సరీపై గ్రామ కార్యదర్శిలు శ్రద్ధవహించాలని ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాదిర్యాల్‌లో బుధవారం నర్సరీని, కంపోస్ట్‌షెడ్, పల్లె ప్రకృతి పనులను పరిశీలించారు. నర్సరీలో ఉన్న మొక్కలకు వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నీరు సక్రమంగా పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రుడు,సెక్రటరీ హాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ కాంత్‌రెడ్డి, చౌదరి చిన్న బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాడర్‌లో 'కలవరం'

- ఎన్నికలకు ముందు పార్టీలో విపత్తు
- టీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కరువు
- దూకుడు పెంచిన ప్రతిపక్షాలు
- పడిపోయిన టీఆర్‌ఎస్ గ్రాఫ్

మొన్నటివరకు టీఆర్‌ఎస్ క్యాడర్‌లో ఉత్సాహం. ప్రతిపక్షాల ముందు ఉద్యమపార్టీగా పోజులు. సంక్షేమ పథకాలు అమలు చేశామని ఈసారి ఎన్నికల్లో తిరిగి మేమే గెలుస్తామన్న ధీమా ఉండేది. నేడు ఆ పరిస్థితులు లేవు. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు కవిత లిక్కర్‌లో స్కాంలో ఈడి ముందు నిలబడటం, రెండోది పేపరు లీకేజీతో తెలంగాణ ప్రభుత్వం ఉక్కిరి బిక్కిరి అవుతోంది. మరి ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా గురుకుల పాఠశాల ఆత్మహత్య రాష్ట్రాన్ని వణికిస్తోంది. ఈ మూడు విషయాలల్లో మీడియా సమావేశంలోనూ.. ఏమి చెప్పుకోవాలో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. దీంతో ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. బీఎస్పీ అయితే ఎకంగా లీకేజీ విషయంలో దీక్ష చేస్తామని హెచ్చరించింది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో టీఆర్‌ఎస్ చప్పబడింది. ఎక్కడ చూసినా వారి మోహంలో నిరాశ తాం డవిస్తోంది. మొన్నటి వరకు ఓ వెలుగు వెలిగిన క్యాడర్ ఒక్కసారి కుప్పకూలినంత పని అయ్యింది. ముఖ్యంగా పాలమూరు, వనపర్తి జిల్లాలకు పేపరు లీకేజీ మరక అంటుకుంది. ఇప్పట్లో ఇది తుడిచేస్తే... చెరిగిపోనిది. రోజుకో మలుపు తిరుగుతూ... రాజుకుంటుంది. మరో ఏడాది లోపు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న సమయంలో ఇటువంటి ఘటనలు జరగడాన్ని టీఆర్‌ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఒకసారిగా టీఆర్‌ఎస్ శ్రేణుల్లో నిరుత్సాహం ఆవరించింది.

బీజేపీ పైనా విమర్శలు..



జిల్లాలో ఒక టీఆర్‌ఎస్ పైనే కాదు బీజేపీ పైనా విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర పరిధిలో ఉండే అనేక ఘటనలకు బాధ్యత వహించాలని కాంగ్రెస్‌తో పాటు టీఆర్‌ఎస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వేల కోట్లను బీనామి పేర్ల మీద అక్రమాలకు పాల్పడిన ఆధానీని ఎందుకు చట్టపరంగ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పేదల ఆర్థిక పరిస్థితులు తగ్గి ఆధానీ వంటి వారి ఆస్తులు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రధాని మోడీ వల్లనే ఈదంతా జరుగుతుందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ శ్రేణులు ప్రతి దాడులకు పాల్పడుతు న్నారు. ముఖ్యంగ దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ... ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

వాస్తవాలను వెలికి తీసి దోషులను శిక్షించాలి



లిక్కర్‌స్కాం అయినా... లికేజీ వ్యవహారమైనా... దోషులకు శిక్ష పడాల్సిందే. ముఖ్యంగా బాధ్యతాయుత 0హోదాలో తప్పులు చేయడం సరికాదు. సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు క్షోబ కలిగే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

- ఎస్పీ నరసింహ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలపై జిల్లా పోలీసుల తరపున సుదర్శన్ కన్వెన్షన్‌హాల్‌లో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచిం చారు. చదువులో ఉత్తమ ప్రతిభను సాధిస్తే విద్యార్థులు తమ జీవితాలను బంగారుమయంగా తీర్చిదిద్దుకోవచ్చ న్నారు. అలాగే విద్యార్థినీలు అపరిచిత వ్యక్తులు ఎవరైనా తమరితో మాట్లాడడానికి ప్రయత్నించినట్లయితే వెంటనే షీటీం వారికి సమాచారం అందించాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను షేర్ చేయొద్దని అన్నారు. వాట్సప్ ,ఫేస్బుక్, జీమెయిల్ ఫేస్బుక్, మానుకో వాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లు అయితే 100, సీటీంకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, ఎంఈవో/ప్రధానోపాధ్యాయురాలు, కె జయశ్రీ, టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కళ్యాణం

మహమ్మదాబాద్: మండల పరిధిలోని మహమ్మదాబాద్, రామాలయంలో, గాదిర్యాల్‌లో శ్రీ రామనంద జ్ఞాన తపోవన ఆశ్రమం, గురువారం సీతారాముల కల్యాణం మహోత్సవం, యజ్ఞలు, సాయంత్రం శకటోత్సవం జరుగుతుందని, భక్తులు వచ్చి కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయా లని మాజీ డీసీసీబీ చైర్మన్ రుద్రారెడ్డి, పీఎసీఎస్సీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు.

పేదలకు కంటికి వెలుగు

మహమ్మదాబాద్: మండల పరిధిలోని బుధవారం దేశాయిపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ రఘుయాదవ్, క్యాంప్ ఆఫీసర్ దిలీప్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమంతో పేదలకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ప్రైవేట్ దవాఖానాకెళ్లి చూపించుకునే ఆర్థిక స్తోమతలేని వారికి కంటివెలుగు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అజీమ్, సీతాబాయి, గౌతమి, కొండమ్మ లలిత, సెక్రటరీ రవీందర్, అంగన్వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ -హన్వాడ

హైదరాబాద్‌లో ఇందిరాపార్క్‌దగ్గర తలపెట్టిన జనచైతన్య బస్సుయాత్ర ముగింపు కార్యక్రమానికి మండల సీపీఎం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు లక్ష్మయ్య మాట్లాడుతూ.. సీపీఎం ఆధ్వర్యం లో చేపట్టిన జనచైతన్య బస్సుయాత్ర వివిధజిల్లాల గుండా కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సభలు సమావేశాలు నిర్వహించారన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, మాసయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

జడ్చర్ల : మండలంలోని ఆలూరు గ్రామం జెడ్పీపరిషత్ ఉన్నతపాఠశాల పదోతర గతి విద్యార్థులకు బీటీఎస్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ వారు పరీక్షల ప్యాడ్ లు, పెన్నులను అందజేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశం సందర్భంగా బీజేపీ నాయకురాలు బాలాత్రిపుర సుందరి తమ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న పదోతరగతి పరీక్షలలో ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రీనాథ్, బుచ్చయ్య, మనోహర్, రమేష్, నందు పాల్గొన్నారు.

గ్రేటర్ మహబూబ్‌నగర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా మహబూబ్‌నగర్‌ను భవిష్యత్‌లో గ్రేటర్ మహబూబ్‌నగర్‌గా తీర్చిదిద్దేదుకు కృషిచేస్తామని మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు ప్రజలు, మున్సిపల్ కౌన్సిల్, అధికారులందరూ కలిసిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ సమావేశంలో నిర్వహించిన 2023- 24 మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తాగునీరు, విద్యుత్ సమస్య, జీతాల కొరత తో సతమతమయ్యేదని, అలాంటిది ఇప్పుడు ప్రతిరోజు మిషన్ భగీరథ తాగినీటితోపాటు, పట్టణంలో అన్నిరకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2014కు పూర్వం పట్టణంలో 7500 మందికి 200 రూపాయల పెన్షన్ ఇస్తుండగా, ఇప్పుడు సుమారు 20,000 మందికి ప్రతినెల 4 కోట్ల 25 లక్షల రూపాయలు పెన్షన్ల రూపేణా ఇస్తున్నామని, 7 సంవత్సరాలలో 407 కోట్ల రూపాయలు పెన్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, సిఎంఆర్ ఎఫ్, పింఛన్లకు నియోజకవర్గంలో 1000కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పట్టణం ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ,400 ఎకరాలలో ఐటి కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నామని, 350 ఎకరాలలో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పుడు పట్టణంలో 150 కోట్ల రూపాయలతో పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే అన్ని వార్డులు పర్యటించి పనులు చేపడతామని, ఇతర శాఖల ద్వారామరో 200 కోట్ల రూపాయలతో పనులు నడుస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్నగర్ ను గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా గ్రేటర్ మహబూబ్ నగర్ గా తీర్చిదిద్దే ప్రణాళిక ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. పట్టణం మరింత అభివృద్ధి చెందితే అలాగే ఐటి కారిడార్‌లో అన్ని పరిశ్రమలు వస్తే ఆస్తి పన్ను రూపేనా వంద నుండి 200కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషిచేయాలని కోరారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ కేసీ నరసింహులు 2023- 24 సంవత్సరానికి సంబంధించి 46 కోట్ల 12 లక్షల రూపాయల అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో పన్నుల రూపేనా 27 కోట్ల 30 లక్షలు, పన్నేతర రూపేనా 17.92 లక్షలు రూపాయలు, 2022- 23 ఆర్థిక సంవత్సరం మిగులు 89.61 లక్షలుగా అంచనా బడ్జెట్ రూపొందించడం జరిగింది. కాగా 2023-24లో 45 కోట్లు అంచనా వ్యయంగా పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలోమున్సిపల్‌లో వైస్ చైర్మన్ గణేష్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ నాయక్ మాట్లాడారు. స్థానిక సంస్థలు, రెవెన్యూఅదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ ఇంజనీర్లు , కౌన్సిలర్లు హాజరయ్యారు.

నిజమైన లబ్ధిదారులకోసమే ఇంటింటి పర్యవేక్షణ

- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



జడ్చర్ల: ప్రభుత్వం అందజేస్తున్న డబల్‌బెడ్రూం ఇండ్లను నిజమైన లబ్దిదారులకు అందజేసినందుకే ఇంటింటికీ తిరిగి పేదలను గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కావేరమ్మపేటలోని 1,2 వార్డులలోని డబుల్ బెడ్రంలకు దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులను కలుసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబల్ బెడ్రూం ఇండ్లకోసం చాలామంది దరఖాస్తులు చేసుకున్నారని, అందరికీ న్యాయం చేసేందుకే ప్రతి కాలనీలో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా కనీసం స్థలం లేకుండా అద్దెఉంటున్న వారికి డబుల్‌బెడ్రూంలు మంజూరు చేస్తామన్నారు. అలాగే ఇంటిస్థలం ఉండి ఇల్లులేని వారికి కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డబల్‌బెడ్రూం పథకంలో భాగంగా రూ. 3 లక్షలు మంజూరు చేయి స్తామన్నారు. నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే కాలనీలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరే పల్లిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు

జడ్చర్ల : మండలంలోని గంగాపూర్‌లో శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో బుధ వారం ఈవో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఫిబ్రవరి నెల 13 నుంచి నేటివరకు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు తమ కానుకలను హుండీలో సమర్పించారని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహి ంచగా దాదాపు రూ. 4,58,935రూపాయల నగదు వచ్చినట్లు వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్‌మేనేజర్, మాజీ సర్పంచ్ అనం తరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఓంకారం మల్లేష్, నరసింహబాబు, చంద్రమౌళి, శివ, ఆలయ ప్రధాన అర్చకు లు కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

- టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు వాకిటి అశోక్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ పట్టణంలో జర్నలిస్టు కాలనీ పేరిట ఎనుగొండ శివారులో సర్వే నెంబర్ 25లో శంకుస్థాపనచేసి డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించిన ప్రాంతంలో జర్నలిస్టులందరికీ డబుల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వాలని టీయూడ బ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు వాకిటి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. కేవలం పట్టాలున్న వారికీ ప్రా ధా న్యత కల్పించి మిగితా జర్నలిస్టులకు ఇతర ప్రాంతాల్లో ప్లాట్లు ఇస్తామని చెప్పడం జిప్లస్‌ఒన్‌లో కట్టిన ఇండ్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. సమాజం లోని ప్రతి సమస్యను ప్రతి జర్నలిస్టు ప్రభుత్వం దృష్టికి తీసికేళ్లే ప్రయత్నంతో పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జర్నలిస్టుల సంక్షేమంకోసంకృషి చేయడం, కష్ట సుఖాలు తెలుసు కుని సహకరించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. మీడియాకు కొత్తగా వచ్చిన వారికి ప్లాట్లు ఇస్తాను అని చెప్పటం హర్షనీయమన్నారు. ఎస్వీఎస్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో పట్టాలు వాపసు ఇచ్చిన 45మందికి పోగా 55ఇండ్లు దా దాపుగా అందరి జర్నలిస్టులకు సరిపోతాయనీ మిగిలిన కొద్ది మంది జర్నలి స్టుల కు దివిటి పల్లిలో, సర్వే నంబర్ 523లో పట్టాలు కోల్పోయిన జర్నలిస్టులకు డబు ల్ బెడ్రూం ఇండ్లు ఇస్తే అందరికి న్యాయంచేసిన వారవుతారన్నారు. మరో సారి అలోచించి సానుకూలంగా స్పందించి అందరికీ జర్నలిస్ట్ కాలనీ ఎస్వీ ఎస్ దగ్గర, దివిటీపల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆగస్టు వరకు సాగునీరు అందిస్తాం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తిమ్మాజీపేట: రైతులు అధైర్య పడద్దని తన జన్మదిన కానుకగా ఆగస్టు 30వరకు వట్టెం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతుకు సాగునీరు అందిస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలకేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలకు అండగా ఉంటానని విద్యా వైద్యం అందించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నానని అన్నారు. ఇంటింటికీ మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు అందిస్తూ నిరుపేద విద్యార్థులకు గురుకులాలు రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంద న్నారు. సీఎం సహకారంతో రెండు నెలల్లో తిమ్మాజిపేటలో రూ. 4:30 కోట్లతో డివైడర్ ఏర్పాటు చేసి జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేకు కట్ చేశారు. 44 మందికి కళ్యాణ లక్ష్మి 11 షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ జక్కా రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాందేవ్ రెడ్డి ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు కిల్లే మల్లయ్య, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హుసేని, కవిత, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీపీవో వెంకటేశ్వర్లును కలిసి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నుంచి ఐదునెలల వేతనాలు వివిధ మండలాల్లో జిల్లా మొత్తంగా పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం గ్రాంట్స్ విడుదలచేసిన జీతాల చెక్కులు ఇవ్వకుండా స్థానికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రామపంచాయతీలైన బాలానగర్, మహమ్మదాబాద్, తాటికొండ, అలాగే జిల్లాలోవివిధ చిన్న పంచాయతీల్లో వేతనాలు లేక కార్మికులు విలవిలలాడుతున్నారని పండుగలు పబ్బాలు పేరుతో విపరీతంగా పనులు చేయించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు జీతాల గురించి మాట్లాడటం లేదని, వేతనాలు అడిగితే పనిబంద్ చేసుకొమ్మని అంటున్నారని ఆయన వాపోయారు. వాస్తవానికి కష్టపడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు లేకపోవడం బాధాకరమన్నారు. అందరికీ న్యాయం చేసే రకంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. వినతిలో అందజేసినవారిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాండు, యూనియన్ నాయకులు బ్రహ్మాచారి, మాధవులు సీఐటీయూ నాయకులు తిరుమలయ్య తదితరులు ఉన్నారు.

అందరికీ సీపీఆర్‌పై అవగాహన అవసరం: ఎస్పీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రోజు రోజుకి పెరుగుతున్న గుండెజబ్బు వ్యాధుల మరణాలు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన అవసరమని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధానకార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్ ఈఎంఆర్‌ఐ, గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ వారి ద్వారా రురల్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో చిరువ్యాపారస్తులకు, ఆటోడ్రైవర్స్, కాలేజీ/స్కూల్ విద్యార్థులకు రురల్‌పోలీస్‌స్టేషన్‌పరిధి ప్రజలకు ఆక్సిడెంట్‌ఫస్ట్ రెస్పాండెర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఆయన ఏండే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో చాలా మంది గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో ప్రతి ఒక్కరిలో సీపీఆర్‌పై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తుండడంతో ప్రతిఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఒకవ్యక్తి వివిధ కారణాలతో (యాక్సిడెంట్‌తోపాము కాటు, కుక్కకాటు, ఆసిడ్/పేష్టిసైడ్ లాంటివి సేవించి, కాల్చుకోవడం, నీటిలో పడడం) ఆపస్మరఖాస్థితిలో ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా ఉండి ఉంటే ముందుగా అతడి దగ్గరికివెళ్లి తట్టి లేపుతూ తన యొక్క మెదడు ఉత్తేజపరిచేలా చేయాలని అలా స్పందించకపోతే ఆ వ్యక్తి యొక్క నాడి పని చేస్తుందా లేదా అని పరీక్షించిన అనంతరం పని చేయని సందర్భంలో అంబులెన్స్, పోలీసులకి సమాచారం చేరవేసి అంబులెన్స్ వచ్చేవరకు సీపీఆర్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, రోడ్ సేఫ్టీ డీఎస్పీ చంద్రబాబు, రాజేశ్వర్‌గౌడ్ సీఐ రు రల్, వెంకటేశ్వర్లు ఎస్సై రురల్, ఈఎంఆర్‌ఐ సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న జెడ్పీ సమావేశం

మహబూబ్ నగర్: జిల్లా పరిషత్ సరసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 4న ఉదయం 10:30 గంటలకు జెడ్పీసమావేశంలో నిర్వహించనున్నట్లు ముఖ్యకార్య నిర్వహణ అధికారి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న జెడ్పీసర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు, పార్లమెంట్‌సభ్యులు, శాసనస భ్యులు, శాసన మండలి సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు, అధికారులు హాజ రవుతారని ఆమె తెలిపారు. జిల్లా అధికారులందరూ వారి శాఖా పరమైన నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బీజేపీ బూటకపు మాటలను ఎండగడదాం

- సీపీఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ బూటకపు మాటలను ఎండ కట్టడానికే సీపీఎం జనచైతన్య యాత్ర నిర్వహించిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. బుధవారం సీపీఎం జన చైతన్య యాత్ర ముగింపుసభకు ఆ పార్టీశ్రేణులు మహబూబ్నగర్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కిల్లె గోపాల్ జెండా ఊపిప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్పొరేట్ విధానాలతో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి రాక ముందు 450రూపాయలు ఉన్న వంటగ్యాస్ 9సంవత్సరాలలో రూ. 1250కి చేరిందని మండిపడ్డారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ 40చట్టాలుగా ఉన్న కోడ్లను నాలుగు కోట్లుగా మా ర్చిందన్నారు. రైతుల వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయాన్ని అదోగతి పాలు చేశారని ఎద్దేవా చేశారు. విద్యుత్ సవరణ చట్టాలను తీసుకొచ్చి పేదలకు మోయలేని భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు మోదీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని గుర్తు చేశారు. దేశంలో పేద ప్రజలకు వరంగా ఉన్నటువంటి ఉపాధిహామీ పథకానికి కేంద్రనిధులు తగ్గించి పథకాన్ని నీరుగార్చే విధంగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత సంవత్సరం కంటే బడ్జెట్లో 40శాతం నిధులు తగ్గించారన్నారు. దేశ జనాభా ప్రకారం ఉపాధిహామీ పథకానికి 2,60,000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు .తెలియపరిచి చైతన్యం చేయడానికి ఈ యాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ యాత్ర ఈనెల 24న నిజాంబాద్‌లో ప్రారంభించి 15 జిల్లాలు తిరుగుతూ నేడు హైదరాబాదులో భారీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరాట్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, బస్సు యాత్ర బృందాలు నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లాదర్శి వర్గ సభ్యులు బోలె చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడియాలమోహన్, రాజ్ కుమార్, నాయకులు ప్రశాంత్, జహంగీర్, విష్ణు, అనురాధ, ప్రశాంత్, భరత్, శివ, నీల, కురుమూర్తి, నందు, ఈశ్వర్, మొగిలి నరహరితదితరులు పాల్గొన్నారు



సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ వరంగల్ మాజీ ఎంపీ రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.. నిరుద్యోగ యువత ఆశలు ఆశయాలని ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటిపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీలో ఉన్న పెద్దలను వదిలేసి చిరు ఉద్యోగులను బాధ్యులుగా చూపిస్తూ ప్రభుత్వ తప్పిదాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన కుమారుడిని బిడ్డను కాపాడుకునే ప్రయత్నంలో తెలంగాణ సమాజంలోని దళితవర్గాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల కోసం బడ్జెట్ సమా వేశంలో 3200 కోట్లు చెప్పి వారి అభివృద్ధి కోసం ఖర్చు చేసింది 150 కోట్లు మా త్రమేనని అన్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తూ తన కుటుంబం మాత్రం ఆర్థికంగా బాగుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య వైద్యం పూర్తిగా గాలికి వదిలేసిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిష్ట్య నాయక్, జిల్లా కో-శాధ్యక్షుడు శేరి పాండు రంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవిందాయక్, సుబ్రహ్మణ్యం, నాయకులు సురేష్, భాస్కర్‌నాయక్, సంతోష్ నాయక్, కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



మహాసభలను జయప్రదం చేయండి

కందనూలు: రేపు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే దళితహక్కుల పోరాట సమితి ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండిలక్ష్మీపతి పిలుపునిచ్చారు. బుధవారం తాడూరు మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. మతోన్మాదుల ఆగడాలను అరికట్టడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనపోరాటాలను నిర్వహించుటలకు భవిష్యత్ కార్యచ రణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలో నిర్ణయాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడు శివశంకర్, చిన్నకుర్మయ్య, ఏ.చెన్నయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కందనూలు: చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పుర చైర్మన్‌కల్పన భాస్కర్ గౌడ్ అన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి మహిళా సంఘం సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పుర చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబురావులు మాట్లాడుతూ.. తడిచెత్త, పొడి చెత్త ప్రమాదకర వ్యర్థాలను వేరుచేసి మున్సిపాలిటీ సిబ్బంది ఆటోలలో వేయాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతపై అడుగులు వేసి నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి బట్ట సంచులను వాడాలని సూచించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయొద్దని తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞచేశారు. కౌన్సిలర్ శ్రీనివాసులు, ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ యాదయ్య, సానిటరి ఇన్స్పెక్టర్ మురళి, హెల్త్‌అసిస్టెంట్లు గణేష్, చెన్నకేశవులు, మెప్మా టీఎంసీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ సోఫియా పెర్విన్, మెప్మా సిబ్బంది పారిజాత, అలివేల, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ -కందనూలు

ఏప్రిల్ 3నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలను నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లుపూర్తయినట్లు కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి పదోతరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఈసారి 10572 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 60 రెగ్యూలర్, ఒకటి ప్రైవేట్‌పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలియజేశారు. ఇందులో సీ కేటగిరి పరీక్షకేంద్రాలు 6ఉన్నాయని వాటికి సకాలంలో ప్రశ్నపత్రాలు చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సారి పదోతరగతి పరీక్షకు కేవలం 6పేపర్లు ఉంటాయని ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పరీక్షకేంద్రాల్లో సీసీ కెమెరాలఏర్పాటు, విద్యార్థులు సకాలంలో చేరుకు నే విధంగా రూట్ల వారీగా బస్సుల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పరీక్షాకేంద్రాల్లో తాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్స్, మరుగుదొడ్లు, అవసరమైన మేరకు ఫర్నీచర్లు వంటిఏర్పాట్లు చేయడం జరిగిం దన్నారు. విద్యార్థులు అనవసరపు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఉద యం 9గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. అడిషనల్ ఎస్పీరామేశ్వర్, డీఈవో గోవిందరాజులు, డీఎం ఆర్టీసీ ధరమ్‌సింగ్, పోస్టల్, విద్యుత్, వైద్య శాఖ నుంచి అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ- కల్వకుర్తి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీకి రాబోయే ఎన్నికలలో శ్రీరామరక్షగా ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వేపూరు గ్రామంలో బుధవారం కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్‌ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ వెల్లువ

- అచ్చంపేట ఇన్‌చార్జి టి. మోపతయ్య

అచ్చంపేట: తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ వెల్లువెత్తుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.మోపతయ్య అన్నారు. పట్టణంలో బుధవారం ఉప్పునుంతల చౌరస్తాలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మోపతయ మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అనంతరం హైదరాబాద్ లోఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాశన్న, వెంకటరమణ, సత్యనారాయణ, మల్లేష్, సందూరి శ్రీనయ్య శ్రీశైలం, నిరంజన్, అల్లాజి, పేపర్ తిరుపతయ్య, అంజి, హోటల్ తిరుపతయ్య శ్రీనివాస్ రెడ్డి, పాండు, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

పెంట్లవెల్లి : మండల పరిధిలోని జటప్రోల్‌లో ఏర్పాటుచేసిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేలకు బీఆర్‌ఎస్‌కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజ కవర్గం అన్ని మండలాలలో, గ్రామాల్లో ప్రభుత్వసంక్షేమ పథకాలు అమలు కా వడం జరుగుతుందని, వ్యవసాయ రంగానికి 24గంటల కరెంటు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరాపెన్షన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలతోపాటు సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు, మన ఊరుమనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. గోప్లాపూర్ రైతులు కాల్వ లైనింగ్ చేయాలని కోరగా సాధ్యమైనంత తొందరగా లైనింగ్ పనులు చేసి రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యేతో పాటు, జటప్రోల్ సర్పంచ్ ఖాజా, ఎంపీపీఉమామహేశ్వరమ్మ, మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, గోపాలపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కో -ఆప్షన్ మతిన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రాజేష్, సురేందర్‌గౌడ్, ఎంపీటీసీ సుమలత, బాలీశ్వరమ్మ, రమణయాదవ్ పాల్గొన్నారు.

రూ. 48 లక్షలకు పలికిన తైబజార్ వేలం

- మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్

అచ్చంపేట రూరల్: పశువులు, మేకల, గొర్రెల సంత వేలం అత్యధికంగా రూ. 48 లక్షల 25 వేల రూపాయలకు పలికిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నా రు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తైబజార్, పశువుల సంత వేలాన్ని నిర్వ హించగా వేలంలో పాల్గొన్న 14మందిలో పశువుల సంత వేలాన్ని డి. సతీష్ అత్యధికంగా రూ. 48 లక్షల 25 వేలకు దక్కించుకోగా, తైబజార్ వేలాన్ని కే. ఆంజనేయులు రూ. 8 లక్షల 60వేలకు వేలాన్ని దక్కించుకున్నారని తెలిపారు. పురపాలక సంఘం అభివృద్ధిలో తన శాయాశక్తుల శ్రమిస్తున్న చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్‌ను డిపాజిట్‌దారులు, కౌన్సిలర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.బలరాం నాయక్, వార్డు కౌన్సిలర్లు సుంకరి బాలరాజు, తగరం శ్రీను, బాబా, రమేశ్‌రావు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రికి సదుపాయాలు కల్పించేందుకు కృషి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ అక్కడ వైద్య సిబ్బంది, ఆసుపత్రికి వచ్చే రోగులకు కలుగుతున్న అసౌకర్యాలపై ఆరాతీశారు. దాదాపు రెండుగంటల పాటు ఆస్పత్రి మొత్తం కలియతిరుగుతూ ప్రభుత్వ ఆస్పత్రిని మెడికల్ కళాశాలకు అప్పగించినందున రోగులకు అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, కానీ ఆస్పత్రి భవనంలో ఇంకా కొన్ని విభాగాలకు సరైన వసతులు లేవని, విషయాన్ని కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రతి సోమవారం, బుధవారం గర్భిణులు ఎఎన్‌సీచెకప్‌కు అధిక సంఖ్యలో రావడం, లేబొరేటరీ పరీక్షలు, ప్రసవాలు సంఖ్యపెరగడం, క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డుల్లో రోగుల సంఖ్య పెరగడంతో స్థలాభావం వంటివి పరిశీలించారు. ఆర్‌ఎంవోలు, స్టాఫ్‌నర్సులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సరిపడ నర్సింగ్ స్టేషన్లు లెవని, డ్రెస్ మార్చుకునే గదులు, నర్సింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చిన్న పిల్లలకు టీకాలు ఇచ్చే ముందు భాగంలోనే ఎక్సరే రూమ్ ఉండటం పక్కనే స్కానింగ్‌రూమ్ వంటివి ఉండటం ఇబ్బందికరమని కలెక్టర్ గ్రహించారు. ఎక్సరే గది మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. అదే విధంగా ఎన్ని కౌంటర్లు అవసరం ఉన్నాయి, నర్సింగ్ సెంటర్లు ఎన్ని ఎక్కడెక్కడ కావాలి, ఎన్ని బీరువాలు కావాలి అనే పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. వచ్చే రోగులకు మాత్రం పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. అసిస్టెంట్ సూపరిండెంట్ డా. సూర్యనారాయణ, డీసీహెచ్ డా రమేష్‌చంద్ర, ఆర్‌ఎంవోలు డా దశరథం, డా బలరాం, డా అజీమ్ ఇతర వైద్యసిబ్బంది ఉన్నారు.



నిరుపేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



తెలకపల్లి: నాగర్ కర్నూల్ నియోజకవర్గ నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్నవారు స్థానిక నెహ్రూ చౌరస్తాలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, అదేవిధంగా మండలంలోని నిరుపేద మహిళలకు ఎంజే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 53 కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ రఘునందన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ ఎం యాదయ్య, మండల కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపీటీసీలు ఆర్ రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, తాసిల్దార్ తబితారాణి పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 2 లక్షలు అందజేత..

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి బుధవారం రూ. 2 లక్షల విరాళం అందజేశారు. గతంలో గ్రామానికి విచ్చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి యాదవ కులస్తుల ఆరాధ్య దేవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణానికి విరాళం చెక్కును ఆలయం నిర్వాహకులకు అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు తరగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. ఆలయ నిర్వాహకులు చైర్మన్ రాఘవేందర్ రెడ్డిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ మల్లేష్ యాదవ్, జగన్ సురేష్ ,తిరుగుడు రాజుయాదవ్ , కట్ల వెంకటేష్, నిరంజన్, శ్రీనుతోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

తిమ్మాజిపేట : మండలంలోని గోరిట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మండలానికి ఆదర్శవంతులుగా నిలవాలన్నారు అలాగే తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ అనుకున్న గోల్ సాధించాలని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంగం కార్యదర్శి జుట్టు ఉత్తరయ్య పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లను, పెన్నులు, కంబాక్సులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నిరంజన్, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

వెల్దండ: మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మైక్రో బయాలజీ లోపరిశోధకుడిగా పనిచేసి రాష్ట్ర గవర్నర్ తమిళ సై చేత ప్రశంసలు పొంది గోల్డ్ మెడల్ సాధించిన ధూళ్ల సందీప్ ను మాదిగల ఐక్య వేదిక నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక నాయకులు గుద్దటి ప్రభాకర్, తక్కళ్ళపల్లి శేఖర్, పోలే రాజు, కొయ్యల పుల్లయ్య,తలారి జంగయ్య,పోలే చంద్ర శేఖర్,కొమ్ము అంజయ్య, పోలే అశోక్, దూళ్ల పెద్దయ్య, శ్రీను, నారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత..

వెల్దండ: ముఖ్య మంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని నారాయణ పూర్ సర్పంచ్ అంజి నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బాణావత్ కంలీకి మంజూరైన రూ.17,500 చెక్కును సర్పంచ్ అంజినాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డుమెంబర్ నరేష్, సురేందర్, సురేష్, గ్రామ అధ్యక్షుడు తరాసింగ్, రెడ్యానాయక్, మాస్టర్ శ్రీను, హన్మంతు, లగ్పతి, ఉపేందర్, రమేష్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

తిమ్మాజీపేట: మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన శివలింగం మంగళవారం అకస్మా త్తుగా మృతి చెందాడు. అతడికి భార్య ముగ్గురు పిల్లలు అనాథలుగా ఉండడంతో విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2003 పదోతరగతి బ్యాచ్‌కి చెందిన తోటిబాల్య మిత్రులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో బాల్యమిత్రులు రమేష్‌నాయక్, తిరుపతయ్య, పరశురాం, శ్రీనివాస్, బాలస్వామి, రాజు, రమేష్ ఉన్నారు.

గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతా..

వెల్దండ: చెరుకూరు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని సర్పంచ్ రేవతి రాజశేఖర్, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెరుకూరులో రూ. 10లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం , సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. వార్డుసభ్యులు భీమరాజ్, సత్యమ్మ లాలయ్య, చంద్రమౌళి, గ్రామ పెద్దలు చంద్రయ్య, వెంకటయ్య, వెంకటయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలి: ఎమ్మెల్యే

బల్మూరు: మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో నిర్వహించిన బీఆర్ ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. ముఖ్య కార్యకర్తలు పార్టీకోసం పట్టుదలతో కృషిచేయాలని, అప్పుడే పార్టీపై ప్రజలలో విశ్వాసం ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీపీ వేనేపల్లి అరుణనర్సింగరావు, సర్పంచ్ రేవతిలింగస్వామి పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

కోడేరు: పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలోని తణుకు మండలం ముద్దాపురం గ్రామ స్కూల్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సోమవా రం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తలను ధ్వంసం చేశారని, అట్టి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిసోమనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకే రక్షణ ఇవ్వలేని ప్రభుత్వాలు సామాన్య ప్రజానీకా నికి ఏ విధంగా రక్షణ కల్పిస్తారని అన్నారు.

31న ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో మండల టిఆర్ఎస్ కుటుంబీకుల సతీసమేత సమ్మేళనాన్ని ఈ నెల 31 శనివారం ఉదయం 10 గంటల నిర్వహి స్తున్నట్లు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నిన్నేపల్లి గణేష్‌రావు బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వస్తున్నారని ఆయన తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

తెలకపల్లి : మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి సివి రామన్ రాష్ట్ర ఒలంపియాడ్ ల్లో జిల్లాస్థాయి మొదటి రెండవ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేంద్రరావు బుధవారం రాత్రి తెలిపారు. 9వ తరగతికి చెందిన శ్రీ వర్షిని జిల్లాస్థాయి మొదటి ర్యాంకు, ఎనిమిదో తరగతికి చెందిన ప్రపుణ్య జిల్లా సాయి రెండు ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంఈవో

తెలకపల్లి : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని మం డల విద్యాధి కారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు బుధవారం మండల కేంద్రం లోని కేకేరెడ్డి పాఠశాలలో కల్చరల్ ఫేస్ట్ సందర్భంగా విద్యార్థుల కు శివగంగా ఫంక్షన్ హాల్ సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి పేరిని, కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. పాఠశాల అధ్యక్షుడు కే లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సి పల్స్ బాలు, ఉపాధ్యాయులు పాషా, వాసు, అనిత, కార్తీక్ పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరుడిగా ఎదగాలి

పెద్దకొత్తపల్లి: నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి భారతదేశం గౌరవ ప్రతిష్టలు పెంచాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డి బాలస్వామి క్లాస్ మెంట్ ల బుక్ కొల్లాపూర్ టీచర్ సుబ్బయ్యలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెన్న చర్లలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.. విద్యార్థిని, విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ సూచించారు. అదేవిధంగా క్లాస్‌మేట్ క్లబ్ కొల్లాపూర్ అధ్వరంలో టీచర్ సుబ్బయ్య విద్యా ర్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డి .చిన్నబాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ భీరంభాస్కర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులురాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ చిరంజీవి, వైస్ చైర్మన్, స్కూల్ కో -ఆప్షన్ మెంబర్ తిరుపతయ్య పాల్గొన్నారు.

ముస్లింలకు ఐక్యత ఖర్జూర కానుక..

వెల్దండ: మండల పరిధిలోని లింగారెడ్డిపల్లిలోని రంజాన్ పర్వదిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఖర్జూర పండ్లను కనుక అందించారు. దర్భంగా ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాదరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, ముస్లిం జంగీర్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రక్తహీనత నివారణ: ఎంపీపీ

నవతెలంగాణ- తెలకపల్లి

చిరుధాన్యాలతో పోషక విలువలతోపాటు గర్భిణులు, కిశోర బాలికలకు చిరుధాన్యాల ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం మండల పోషణస్థాయి సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మధు ఇన్చార్జి ఎంపీడీవో భాస్కర్, ఎమ్మార్వో తబితారాణి, ఏపీఎం నిరంజన్, హెల్త్ సూపర్వైజర్ వజ్రమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ, ఎంపీటీసీలు రమేష్‌లక్ష్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మధు మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలకు, చిన్నపిల్లలకు రక్తహీనత ఉన్నందువలన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని రాగులు కొర్రలు, సామలు అండ్రుకొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు, ఊదలు వీటిని చిరుధాన్యాలని వీటిలో ప్రోటీన్స్ ఫైబర్ ఎక్కువగా ఉంటుందని ప్యాడ్స్ తక్కువగా ఉంటుందని, ఈజీగా డైజేషన్ అవుతుందని డయాబెటిస్ వారు ఎక్కువగా తినాలని అన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ ఆరోగ్యవంతమైన భారత దేశ మార్చాలని తెలియజేశారు. గర్భి ణులు, బాలింతలు, కిషోర్‌బాలికలు, అంగన్వాడీటీచర్లు చంద్రకళ, అక్షరిరాధా, ప్రభావతమ్మ, సుకన్య జహీరాబాద్ విద్యావతి, జ్యోతి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటిపరీక్షలు చేయించుకోవాని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరారు. బుధవారం మండల పరిధిలోని రంగాపూర్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచి లోక్యనాయక్, ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్‌లతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతబాయి, సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు రాజేశ్వ ర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పర్వతాలు ముదిరాజ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బల్మూరు: మండల పరిధిలోని పోలిశెట్టి పల్లిలో కంటివెలుగు రెండోవిడత కార్యక్ర మాన్ని ఎంపీపీ శ్రీమతి వేనేపల్లి అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నాయకులు జబ్బుఎల్లయ్య, గుర్రపు మల్లేష్, పలగొర్ల తిరుపతయ్య, గంట్ల సురే ష్, సాయిలు, రాము, కురాకుల సురేందర్, పిల్లి బాలరాజు, కార్తీక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధనరాజు పాల్గొన్నారు.

నేడు శ్రీరాముడి కళ్యాణోత్సవం

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేకపూజలు, కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమైనట్లు రామలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆలయంలో మంగళవారం రాత్రి మత్య సంగ్రాణం, అంకురార్పణ కార్యక్రమాన్ని వేదబ్రాహ్మనులచే శాస్త్రోక్తంగా ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం బజారు అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా నిర్వహించి అనంతరం ఎంపిక చేసిన మహిళా భక్తులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగానేడు రాంనగర్ కాలనీలో శ్రీ సీతారా మచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం అభిజి త్‌లగ్నం పుష్యమి నక్షత్ర యుక్తంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించను న్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాలు



నవతెలంగాణ- మిడ్జిల్

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా (పోషణ పక్షం) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలం లోని దోనూర్, వస్పూల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు కల్పన, సావిత్రి కిషోరబాలికలు, గర్భిణులకు చిరుధాన్యాలు వాటి యొక్క పోషక విలువల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శషంక్ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన అహారం, జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కల్పన, సావిత్రి, ఏఎన్‌ఎం పారిజాత, అంగన్వాడీటీచర్లు బాలీశ్వరమ్మ, ఈశ్వరమ్మ, రంగమ్మ పాల్గొన్నారు.

కోడేరు : పోషణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైలారం గ్రామపంచా యతీలలో ఆయాతండాల అంగన్వాడీ టీచర్లు పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషణపై వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను అంద జేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూ పర్వైజర్ భాగ్యలక్ష్మి, హెచ్‌ఎం ఆంజనేయులు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, చంద్రమ్మ, ధర్మావతి తదితరులు ఉన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కోడేరు: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా విష్కరణ నిర్వహించారు. మండల అధ్యక్షు డు ఓర్సు రామకృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ వేదికనిచ్చిన ఏకైక పార్టీ తెలు గుదేశం పార్టీ అని ఆయన అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ వీడిన నాయకులు మళ్లీ టీడీపీ బలోపేతానికి తిరిగి రావాలని, టీడీపీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వి హరీష్, జనం పల్లి ఎర్రోళ్ల చెన్నయ్య, పెద్దపల్లి లక్ష్మణ్, రాములు, పర్వతాలు, సంజన్న, శంకర్ పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలో టీడీపీ 41వ ఆవిర్భదినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీపురం చౌరస్తాలో జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కట్‌చేసి అనంతరం జెండా ఆవిష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సహాయక కార్యదర్శి డి బాలకృష్ణ, మాజీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ జాఫర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాం, శివ, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజలే కొరివి పెడతారు..

కొల్లాపూర్: దేశానికి ఎంతోచేసిన రాహుల్‌గాంధీ కుటుంబం రాహుల్‌పై వేసిన అనర్హత వేటు రాజ్యాంగాన్ని దుర్వినియోగపరచడమే అని కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, ఏఐసీసీ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్ తమిళనాడు ఇంచార్జ్ డాక్టర్ కేతూరి వెంకటేష్ మండిపడ్డారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో రాహుల్‌గాంధీపై పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసనగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామ్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాస్వామ్య పరిరక్షణ సత్యాగ్రహ దీక్షలో నియో జకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి,భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు. దేశఐక్యత- ప్రజాస్వామ్య పరిరక్షణకోసం రాహుల్ భారత్ జోడోయాత్ర చేపట్టడంతో వచ్చిన ప్రజా ఆమోదాన్ని జీర్ణించుకోలేకనే వయనాడ్ పార్లమెం ట్ సభ్యులుగా ఉన్న వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు సెక్రటరీ ప్రకటిం చడం అనేది బీజేపీ చేస్తున్న కుట్ర. అన్నారు. నాయకుడు రాహుల్ గాంధీ ప్రభుత్వా బంగ్లాను ఖాళీ చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాముయాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిదెలరాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్:

మండలం ఐనోల్ జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 50మంది విద్యార్థులకు ఐనోల్‌గ్రామం, శివారుతండాకువాసి శ్రీకాంత్‌నాయక్ తను చదువుకున్న ఐనోల్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ప్యాడ్, స్కేలు, రబ్బరు, పెన్ను, పెన్సిల్, జూమర్, బహుకరించి పాఠశాలలో 50 మంది వి ద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్‌ను శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్య శ్రీనివాస్‌గౌడ్, మాల్యా పెంట్యానాయక్, రమేష, ఆనంద్, పాండు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు బాధ్యతతో పనిచేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కలెక్టర్ ఆఫీస్ పక్కన పార్క్ కొరకు స్థల పరిశీలన , ఎంసీ హెచ్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ని, ఈ డబ్ల్యు ఐడీసీ అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్మించే రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. గాంధీ చౌక్ లో రోడ్ వైండింగ్ పని తనిఖీ చేశారు. అలాగే కొత్త ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ను సందర్శించి మిగిలిన పనులను పూర్తి చేసి అప్పగించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు ఈఈ. దేశ్య నాయక్, దానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎడ్ల గిరక పోటీలు

ఆత్మకూర్ : శ్రీరామనవమి ని పురస్కరించుకొని మండలంలోని మూలమల్ల గ్రామంలో గురువారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల రెండు బండ్ల ఎద్దుల గిరక పోటీలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రక టనలో తెలి పారు. మొదటి బహుమతిగా రూ.16000, రెండో బహుమతిగా రూ.12000, మూడో బహుమతిగా రూ.8000, నాలుగో బహుమతిగా రూ. 6000 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.500లు, పోటీల నియమ, నిబంధనలు , ఒక బస్తా ఇసుక బం డిపై వేయబడును. ఒక జత ఎద్దుల వెంబడి ఐదుగురు మాత్రమే ఉండాలి.కమాండ్ ఎద్దులు కట్టకూ డదు. ఎద్దులతో కలుపట్టకూడదు. మరిన్ని వివరాలకు 9014798759, 9701329134లను సంప్రదించాలని కోరారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మున్సిపాలిటీలో 2023-24 బడ్జెట్ సమావేశం



కొత్తకోట : కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు మీ అందరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవార్అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీలో 2023- 2024 సంవత్సరా ఆర్థిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను, ఇంకా ఇతరత్రా పన్నులు నేరుగా మున్సిపల్ ఖాతాలో జమయ్యేవిదంగా ఫోన్ ఫే, గూగుల్ ఫే తదితర వాటిలో పన్నులు చెల్లించే విదంగా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో పని భారం తగ్గుతుందన్నారు. మార్కెట్ సము దాయం కూడా త్వరలో పనులు పూర్తి అవుతాయని పట్టణ గ్రామాల ప్రజలకు మార్కెట్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అన్నపూర్ణ పేరుతో రూ.5లకు అన్నం పెట్టే కార్యక్రమం కొత్తకోటలో త్వరలో ప్రారంభించుకుందామని అందుకు మున్సిపల్ తీర్మానం చేయాలని సూచించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే

మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటదని ఇది వరకే మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.20కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని అన్నారు. దేశంలోని 23 రాష్టంలో 20 మున్సిపాలిటీలకు ఉత్తమ మున్సిపాలిటీల అవార్డులు వచ్చాయని అందులో తెలంగాణకు 19 మున్సిపాలిటీలు అవార్డులు అందుకున్నాయని తెలిపారు.అందులో కొత్తకోట, భూత్పూర్ మున్సిపాలిటీలకు అవార్డులు వచ్చాయని వచ్చిన గుర్తింపును ఎప్పటికి కాపాడుకోవాలని సూచించారు. అనంతరం కొత్తకోట మండలానికి సంబంధించిన 8 కల్యాణ లక్ష్మీ చెక్కులు, 7సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని, వైస్ చైర్మన్ జయమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీని వాస్, కౌన్సిలర్లు పద్మసంధ్య, మహేశ్వరి, నారాయణమ్మ భరత్ భూషణ్, ఖాజా మైనోద్దీన్, కొండారెడ్డి, నవీన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మిషేక్, వసీం, సు జాత, సుల్తానా, మున్సిపల్ అధికారులు రమేష్ నాయక్, శ్యాం పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి పూజలు చేయాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో వనపర్తి జిల్లా కేంద్రం లోని రాములోరి దేవాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట జరుపుకుంటామని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతారాముల కల్యాణానికి ముందు వాల్మీకి విగ్రహానికి పూజ నిర్వహించాలని పేర్కొన్నారు. రాములవారి దేవాలయాల్లో వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలుగు ప్రజలు భద్రా చల క్షేత్రంలో సీతారామ కల్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. శ్రీరామనవమి పండుగను భారతీ యులందరూ పరమ పవిత్ర దినంగా భావించి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా, పల్లె పల్లెల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం సంప్రదాయం.

హుమ్రా యాత్రికుడికి సన్మానం



కొత్తకోట : మున్సిపాలిటీ పరిదిలోని 15వ వార్డు యూత్ అధ్యక్షుడు ఎండీ సాధిక్ గురువారం హుమ్రా యాత్రలో భాగంగా పవిత్ర మక్కా మదీనాకు వెళ్తున్న సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవిత్ర హుమ్రా యాత్ర దిగ్విజయంగా విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇదిలాఉండగా యాత్రకు వెళ్లిన తర్వాత పవిత్ర మక్కా మదీనాలో తమ ప్రియతమ నేత ఎమ్మెల్యే మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని.. అదే మాదిరిగా సీఎం కేసీఆర్ పీఎం కావాలని పవిత్ర మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థన చేస్తానని 15వ వార్డు యూత్ అధ్యక్షుడు ఎండీ సాధిక్ చెప్పారు.

పట్టణంలో స్వచ్ఛ ర్యాలీ..



ఆత్మకూరు : పట్టణంలో బుధవారం స్వచ్ఛ వారోత్సవాల్లో (స్వచ్ఛ భారత్)లో భాగంగా స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మెప్మా కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ సంచులు వాడకుండా ఉండాలని, బట్ట సంచులు వాడాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్రెడ్డి, కమి షనర్ రమేష్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు ,మున్సిపల్ సిబ్బంది , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

వీపనగండ్ల : మహిళలు, గర్భిణీలు,బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మమ్మ సూచించారు. బుధవారం మండలంలోని తూముకుంట గ్రామంలోని రెండో అంగన్వాడీ కేంద్రంలో మినిట్ మీద చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వంటల పోటీలు భర్తలతో చేయించడం, బరువు ఉన్న పిల్లలను సూచించి వారికి చిరుధాన్యాలు ఎంత అవసరమని ప్రోగ్రాంలో వివరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ..
జీపీ సహకారం అభినందనీయం

ఊటుక్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు స్థానిక గ్రామ పంచాయతీ తరపున పాఠశాలకు పలు రకాలుగా సహకారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తునందుకు పాఠశాల యాజమాన్యం తరపున గ్రామపంచాయతీ పెద్దలు, సర్పంచ్ శాంతమ్మ , సెక్రెటరీ సాయినాథ్ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయురాలు శ్వేత పాఠశాల చైర్మన్ చిన్ననర్సింలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదు : ఎమ్మెల్యే



కొత్తకోట : కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీ, రైతు బంధు, రైతు బీమా తీసుకున్న లబ్ధిదారులు ఓటేస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులకు డిపాజిట్ కూడా దక్కదని ఎ మ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలో రూ.50 లక్షలతో 12 కులసంఘాల భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తాపీ మేస్త్రీల సం ఘం, బైక్ మెకానిక్ సంఘం, ఆరోగ్య వాకింగ్ క్లబ్, కటిక సంఘం, రెడ్డి సంఘం, వివే కానంద ఆటోడ్రైవర్స్ సంఘం, ముస్లిం మైనార్టీ సంఘం, పోటో గ్రాఫర్స్ సం ఘం, ట్రాక్టర్స్ అసోసియేషన్, గుడ్ సిడ్ సొసైటీ సంఘం, బుడగజంగం సంఘం, ఎరుకలి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమిపూజ చేసి నట్లు తెలిపారు. పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్ర వేశ పెడు తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఒకటి కూడా లేవని అ న్నారు. మోడీకి ప్రజలు అంటే ప్రేమ లేదని అంబానీ, ఆదానిలంటేనే ఎక్కువ ప్రేమ ఉందని ఆరోపించారు. దేశాన్ని దోచిపె డుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి బీ ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడే రాజకీయం చేయాలి కానీ మిగతా సమయంలో అభివృద్ధి వైపు దృష్టి మళ్లించి అభివృద్ధి చేయాలని సూచించారు. అప్పుడే ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్పర్సన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్, సిం గిల్ విండో అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశా ంత్, మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి, బాల నారాయణ, కో ఆప్షన్ స భ్యుడు మిషేక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

పులిగుట్ట మైనింగ్ రద్దు చేయాలి..

మండలంలోని అమడబాకుల గ్రామంలోని పులిగుట్టను గ్రామస్తులకు చెందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని.. మైనింగ్ కాంట్రాక్టర్ను వెనక్కి పంపాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్రెడ్డి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్కు లెటర్ ప్యాడ్ ద్వారా లేఖ రాసి అందజేశారు. అమడబాకుల గ్రామానికి పులిగుట్ట ఒక రక్షణ కవచంలా ఉందని.. ప్రస్తుతం పులిగట్టకు ఆనుకుని ఏనుగుంట రిజర్వాయర్ ఉందని.. ఈ రిజర్వాయర్ ద్వారా రెండు నియో జకవర్గాలకు పంటల సాగుకు నీరు అందుతుందని గుర్తు చేశారు. పులిగుట్టకు మరోవైపు మోడల్ స్కూల్.. కస్తూర్బా స్కూల్ కొనసాగుతుందని.. ఇంకొక వైపు విద్యుత్ సబ్స్టేషన్ ఉందని లేఖలో వివరించారు. గొర్రెలు పులిగుట్టపై మేస్తున్నాయని..దీని ద్వారా 1000 మంది ఉపాధి పొందుతున్నారని.. మరోవైపు ఏనుగుంట రిజర్వాయర్లో చేప పిల్లల పెంపకంతో మరో 500 మంది మత్స్య కార్మికుల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. అమడబాకుల గ్రామస్తులు పులిగుట్టను కో ల్పోతే.. పై అంశాలను తాను పక్షం రోజుల కితం పులిగుట్టను సందర్శించి స్వయ ంగా చూశానని..పై అంశాలను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్ను వెనక్కి పంపి అమడబాకుల గ్రామస్తులకు యథాస్థితిలో పులిగుట్టను అప్పజెప్పాలని ఎమ్మెల్యే కలె క్టర్కు లెటర్ అందజేయగా సానుకూలంగా స్పందించారు.కార్యక్ర మంలో జెడ్పీవైస్ చైర్మన్వామన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియంతృత్వ పరిపాలన దిశగా మోడీ అడుగులు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ



వనపర్తి : దేశంలో నియంతృత్వ పాలనవైపు బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ప్రతిఘటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ పిలుపునిచ్చారు. బుధవారం అబ్రహం అధ్యక్షతన వనపర్తి సీపీఐ కార్యాలయంలో జిల్లా విస్తృత సీపీఐ కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కింది కోర్టు శిక్ష వేసి అప్పీలుకు, నెల రోజుల సమయం ఇచ్చినా ఆగమేఘాల మీద ఎంపీ పదవి చేయడమే గాక, నివాసం కూడా ఖాళీ చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు. రాహుల్ కర్ణాటకలో విమర్శ చేస్తే గుజరాత్ కోర్టులో దావావేయటం, జడ్జ్ ఒక సంవత్సరం చాలదంటూ వ్యాఖ్యానిస్తూ రెండేళ్ల శిక్ష వేయటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఈ తీర్పు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రతిపక్ష పార్టీలపై కక్ష కట్టి సీబీఐ, ఈడీ కేసులతో చిన్నా భిన్నం చేసే ప్రయత్నం దుర్మార్గమన్నారు. నరేంద్ర మోడీ ఆదాని మధ్య బంధం ఏమిటో చెప్పాలన్న ప్రశ్నకు సమాధానం లేదన్నారు. ఆదానికి మోడీకి ఎన్నికల్లో ఆర్థిక బంధం ఉందన్నారు. .డొల్ల కంపెనీలతో దేశాన్ని కొల్లగొడుతున్న ఆదానికి, మోడీ ప్రభుత్వం యావత్తు మద్దతు ఇవ్వడం విచిత్రమన్నారు. రాష్ట్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు నిర్వహించే పాదయాత్రలలో ప్రజలకు విషయాలు వివరిస్తామన్నారు. జిల్లా నాయకులు అబ్రహం, మోష, కురుమయ్య, రవీందర్, మశప్ప,గోపాల్ ,రాబర్ట్ ,రమేష్ కుతుబ్, చర్మారెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాస్తారోకో ..



ఆత్మకూరు : మండలంలోని తూంపల్లి, కతేపల్లి, ఆరేపల్లి, తిపుడంపల్లి, గ్రామాల రైతులు బుధవారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ఎదుట సాగునీటి కోసం రాస్తారోకో నిర్వహించారు. జూరాల ప్రాజెక్టు నుంచి వివిధ కాల్వ ద్వారా విడుదలయ్యే నీరు పంటకు సక్రమంగా అందడం లేదని , వారబందీ పద్ధతి అని చెప్పి కేవలం రెండు,మూడు రోజులు మాత్రమే కాలువలకు నీరు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇదివరకు వేసిన వరిపైర్లు సరిగ్గా పెరగడం లేదని వాపోయారు. అక్కడక్కడ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరుస్తూ వరిమొక్కలను అధికారుల దగ్గర ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ , నాయకులు మద్దతు పలికి మాట్లాడుతూ ప్రధానంగా రైతులకు వారంలో నాలుగు రోజులు నీరు వదలాలని ఉన్నప్పటికీ అధికారులు రెండురోజులు ఇవ్వడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతులను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. ఇట్టి నీటి విషయమై సంబంధిత మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ద్వారా చర్చించి సాగు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు . సమస్య పరిష్కారం కాకుంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం, ఘేరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై శనివారంలోపు సమస్యను ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారని పేర్కొన్నారు. శనివారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద మొత్తంలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం తాహసీల్దార్ సింధుజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తూమ్ పల్లి, సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నలగొండ శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాసరెడ్డి, రహమతుల్లా, గణేష్ ,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు కావు.. వీడ్కోలు సమావేశాలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జీఎంఆర్



కొత్తకోట : ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టి మళ్లించేందుకు విందు వినోదాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కానీ అవి ఆత్మీయ సమ్మేళనాలు కావు వీడ్కోలు సమావేశాలు అని మహబూబ్ నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్రెడ్డి ఎద్దేవాచేశారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యే అల ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిన తీరుపై మండిపడ్డారు. మున్సిపాలిటీకి 30 పడకల ఆస్పత్రి, డిగ్రీ కాలేజ్, ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్ తీసుకువస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకూ అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఎమ్మెల్యే ఏ మొఖం పెట్టుకుని మున్సిపాలిటీలో తిరుగుతున్నారని ప్రశ్నించారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా తాము గడపగడపకు పర్యటిస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే అల పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. మోదీ పేరుతో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న వారిని వదిలి ప్రజల పక్షాన గళమెత్తిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం ప్రజాస్వామ్యానికే మాయ ని మచ్చ అన్నారు. ఇది బీజేపీ నియంతృత్వ పాలనకు పరాకాష్ట అని జీఎంఆర్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర, దేశ ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. భారత్జోడో యాత్రకు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభించిందని, దీనిని మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందన్నారు. దేశం కోసం తమ యావత్ ఆస్తులు అర్పించిన రాహుల్ గాంధీని ఇల్లు ఖాళీ చేయమనడం శోచనీయమన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబోయే రోజుల్లో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపగు ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణావర్ధన్రెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల బాబన్న, మాజీ సర్పంచ్ బాలస్వామి, మేస్త్రీ శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బోయేజ్, పీ. కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సలీం ఖాన్, సాయన్న గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ బాలరాజ్, అజ్జకొల్లు శ్రీనివాస్ యాదవ్, అతిక్, బంగారయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గుంత రమణ, కురుమూర్తి, కురుపయ్య, కృష్ణయ్య మోహన్ రెడ్డి, బాల్రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు ముస్తఫా, చిన్నచింత కుంట మండల కాంగ్రెస్ నాయకులు ఫర్దిపూర్ తెలుగు వెంకటేష్ పాల్గొన్నారు.

ఈత చెట్ల నరికివేతపై జిల్లా అధికారికి ఫిర్యాదు



పెబ్బేరు : మండలంలోని గుమ్మడంలో ఈత చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్గౌడ్ అన్నారు. వివిధ పత్రికల్లో వచ్చిన దానికి స్పందిస్తూ బుధవారం జిల్లా కమిటీ గుమ్మడం గ్రామాన్ని సందర్శించారు. గతంలో కూడా కంబాలాపూర్లో ఆరు నెలల క్రితం దాదాపు 50 ఈత చెట్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఏదో క్రిమిసహాయక రసాయనాలతో చలి ఈత చెట్లను నాశనం చేసినట్లు పేర్కొన్నారు. ఆ ప్రదేశాన్ని తాహసీల్దార్ సుజాత, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓంకారు గ్రామాన్ని సందర్శించి .ఈత చెట్లను తొలగించిన ప్రదేశానికి జిల్లా కమిటీ గౌడ సంఘం సభ్యులు గ్రామానికి చేరుకొని గుమ్మడం గ్రామానికి చెందిన రాఘవేందర్ గౌడ్ గౌడ సభ్యులతో మాట్లాడుతూ ఈ చెట్లను తొలగి ంచిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి జిల్లాల్లో ఎక్కడ పునరావృతం కాకుండా ఎక్సైజ్ అధికారులు,పోలీసు అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అల్లాడి భగవంతు గౌడ్ ,రవీందర్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్ , వనపర్తి పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, శ్రీరంగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు యన్ వెంకటేష్ గౌడ్, పెబ్బేర్ మం డల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, గుమ్మడం సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

వీపనగండ్ల : మండలంలోని వల్లభాపురంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గుడి నిర్మాణానికి సహకరించిన గుడి నిర్వాహకులు మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, సర్పంచ్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ కల్యాణంలో పాల్గొనాలని కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఉంటాయని పేర్కొన్నారు.

ఏప్రిల్ 1న ఇంటర్వ్యూలు

వీపనగండ్ల : మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏప్రిల్ ఒకటో తేదీన ఉదయం11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కతలప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మూడు యూనిట్లకు 30 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు విధిగా సకాలంలో హాజరుకావాలని కోరారు.

వేధింపులు ఆపాలి



ఆత్మకూరు : జర్నలిస్టు కుటుంబంపై వేధింపులు ఆపాలని వనపర్తి జిల్లా జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అమరచింతకు చెందిన జర్నలిస్టు చిన్న కురుమన్న ఇంటి ముందర ఉన్న మూడు ఫీట్ల సొంత స్థలాన్ని రోడ్డుగా చిత్రీకరించి కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు., పట్టణంలోని నాలుగో వార్డులో 12 ఫీట్ల రహదారిని ఇరువైపులా కబ్జా చేసి ఇండ్లు, బాత్రూంలో నిర్మించుకున్న వ్యక్తులే జర్నలిస్టు కుర్మన్న పై తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వ్యక్తుల పట్ల చర్యలు తీసుకుని ఇండ్లను, బాత్రూంలను కూల్చివేయాలని, జర్నలిస్ట్ కురుమాన్న కు న్యాయం చేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజాను కోరారు. లేని పక్షంలో న్యాయం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఆందోళనకైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జిందే మురళి, తిరుమలేష్ ,మహిపాల్, శ్రీకాంత్, ప్రవీణ్ ,మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

హామీని అమలు చేయాలి : జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీని అమలు చేయాలలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ జాతికి రూ.250 కోట్ల రూపాయలు ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతలగుతున్న సమయంలో ఇక తెలంగాణ రాదేమో అనే ఆలోచనలో కాసోజు శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తా దగ్గర పెట్రోల్ పోసుకొని తెలంగాణ కొరకు ఆత్మబలిదానం చేసుకున్న వ్యక్తి , కానీ ఈరోజు ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబాలను విస్మరించిన తెలంగాణ ప్రభుత్వం విమర్శించిన వారికే మంత్రి పదవులిచ్చి ఇస్తూ తెలంగాణ కొరకు పోరాటాలు చేసిన విశ్వబ్రాహ్మణ జాతిని మరిచి, ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి విశ్వబ్రాహ్మణ జాతిలో ఉండే నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికీ ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు ఇవ్వాలన్నారు. స్వర్ణకారులకు సైతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, లేనిపక్షంలో త్వరలో రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ సత్యనారాయణ చారి, లింగమూర్తి ,ఆచారి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

టీడీపీ సభకు తరలిన నాయకులు

కొత్తకోట : తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలంలోని టీడీపీ తమ్ముళ్లు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ముందుగా చౌరస్తాలో టీడీపీ జెండాను ఆవిష్క రిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్కొండ యాదవ్, కొత్త కోట టౌన్ అధ్యక్షులుకృష్ణారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, మం డల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ జనార్దన్ సాగర్, నాటు వెల్లి సాంబ నారాయణ నాయక్, కానాయపల్లి శ్రీనివాసులు, గోకరయ్య, శ్రీరాములు నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, టీడీపీ భాస్కర్, చంద్రమోహన్, బి కొండన్న, తిరుపతయ్య నాగరాజు, శ్రీనివాసులు, గోవింద్ పాల్గొన్నారు.



ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట టౌన్ : జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి ప్రహరీ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న మురుగు కాలువల నిర్మాణ పనులు తొందరగా పూర్తిచేయాలని, మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని అన్నారు. వార్డులలో కిటికీలను మరమ్మతులు చేయించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విశ్రాంతి కై షెడ్యూల్ను ఏర్పాటు చేయాలని రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేటట్లు తగుచర్యలు చేపట్టాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ రంజిత్ కుమార్, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ కార్యాలయం తనిఖీ



నారాయణపేట టౌన్ : పట్టణ శివారు సింగారం క్రాస్ రోడ్ దగ్గర ఉన్న జిల్లా వైద్య శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ కోయా శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించు కోవాలని, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు ఇవ్వాలన్నారు. కంటివెలుగు అద్దాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన అద్దాలు పంపిణీ చేసిన అద్దాల వివరాలు వైద్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

- జిల్లావ్యాప్తంగా ఆలయాల ముస్తాబు
  పందిళ్లు, మండపాల ఏర్పాటు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



నవ తెలంగాణ-నర్వ

ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్లపక్షం నవమి నాడు శ్రీరాముడు జన్మించిన రోజునే దేశవ్యాప్తంగా శ్రీరామనవమి పండగను నిర్వహిస్తారు. రావణుడ్ని తిరిగి అయోధ్యకు చేరుకున్న రోజు ఇదే. సీతారాముల కల్యాణాన్ని నవమిరోజునే నిర్వహిస్తారు. మరుసటిరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరుగుతుంది. శ్రీరామ నవమి పురస్కరించుకుని గ్రామాల్లోని శ్రీరామాలయాలను, ఇతర ఆల యాలను రంగురంగు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయాల్లో రెండురోజులుగా వివిధ కార్యక్రమాలతో పాటు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాల తయారీ చేపట్టారు. శ్రీరామనవమికి ముస్తాబైన ఆలయాలు అఖిలాండకోటి బ్రహ్మాం డనాయకుడు శ్రీరామ చంద్రుడి కల్యాణం సందర్భంగా రామాలయాలను ముస్తాబుచేశారు.మండల కేంద్రంలోని రామాలయంతోపాటు మండలపరిధి రాయికోడ్, పాతర్చేడ్, ఉందేకోడ్ లంకాల, రాంపూర్, యాంకీ, జంగంరెడ్డిపల్లి, పెద్దకడుమూర్, కళ్వాల్గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాలను అందంగా అలంకరించారు. గురువారం సీతారాముల కల్యాణఉత్సవాలను వైభవంగా నిర్వహిం చనున్నారు. మండల కేంద్రంలోని రామాలయాన్ని సుందరంగా ముస్తాబు చేశా రు. సీతారాముల కల్యాణానికి భక్తులు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహ కులు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

మల్దకల్: మండలంలోని తాటికుంటలోని పట్టాభి సీతా రామస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీసభ్యులు, వేద పండితులు రమేషా చార్యులు, వారి బృందం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూజ నిర్వహిం చనున్నారు. గ్రామా నికి చెందిన బుడ్డా రామన్న గోపాల్గౌడ్ రూ. 6 లక్షలతో రథాన్ని చేయించి సీతారాముల వారికి సమర్పించాడు. 29న ధ్వజారోహణం, అబిషేకం, సాయంత్రం పల్లకిసేవ దశమి కట్టవరకు ఉండును, తదుపరి తీర్థప్రసాదాల వితరణ, 30న సీతారామస్వామివారి కల్యాణం, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ, సాయంత్రం 4గంటల నుంచి రథోత్సవం, 31 స్వామివారికి అభిషేకం, ధ్వజారోహణం, చక్ర స్నానంతో ఉత్సవాలు ముగిస్తాయి. 30న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహి స్తున్న కల్యాణ మహోత్సవం, రథోత్సవం సందర్భంగా తాటికుంట గ్రామప్రజలు, మండల, జిల్లా ప్రజలు పాల్గొని కల్యాణ రథోత్సవాన్ని జయప్రదం ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

కూరగాయల విక్రయానికి అనుమతులివ్వాలి

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో, రైతు బజార్లో ఎప్పటి మాదిరిగా కూరగాయలను అమ్ముకోవడానికి అనుమతులు ఇవ్వాలని మహిళలు కోరారు. నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయలు అమ్ముకోవాలని మున్సిపల్ అధికారులు మాపై హుకుం జారీ చేయుచున్నారని మహిళలు వాపోయారు. మేము గత వారం రోజుల నుంచి నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయల వ్యాపారానికి వెళ్లినాం అక్కడ మా వ్యాపారాలు కొనసాగడం లేదన్నారు. మేము పెట్టుబడి పెట్టిన కూరగాయలకు డబ్బులురాక జీవనోపాధి గడవ డం చాలా ఇబ్బందికరంగా ఉందని, తమ కుటుంబం పిల్లలు రోడ్డుపై పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము వారం రోజుల నుంచి నష్టాల పాలయ్యాం. సంబంధిత మున్సిపల్ అధికారులు మాకు యధావిధిగా ఇది వరకు విక్రయించే ప్రదేశంలోనే కూరగాయలు అమ్ముకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరుచున్నాము. లేనిచో తమ బతుకులు ఆగమ్య గోచరంగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణానికి దూరంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్కుప్రజలు కూరగాయలు కొనడానికి ఇష్టం చూపడం లేదన్నారు. సంబంధిత అధికారులు తమకు కూరగాయల మార్కెట్ దగ్గరనే స్థలం కేటాయించినచో అదే స్థలంలో కూరగాయలు విక్రయిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



గట్టు : మండలంలోని మాచర్లలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ పీజీ సిద్ధి రామప్ప ఆధ్వర్యంలోని 71 మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పరీక్ష సమయంలోనే టీవీలకు మొబైల్ లకు దూరంగా ఉండా లని అన్నారు.ఆయనతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, యువకులు పేపర్ నరసింహులు గౌడ్ ,హమాలీ నర్సిం లు, ఉపాధ్యాయులు రఘు, రేణుక , రఘు, చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం కోసమే పాదయాత్ర

- గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : ఆత్మగౌరవం నిలబెట్టుకోవడం కోసం, నడిగడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసమే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.13వ రోజు ధరూర్ మండలంలోని పార్చర్ల, సోంపురం, మన్నాపురం, ధరూర్, బూరెడ్డిపల్లి, ఓబుల్లోనిపల్లి, మార్లబీడు, ర్యాలంపాడు గ్రామాల మీదుగా ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. మన్నాపురం ధరూర్,బూరెడ్డిపల్లి, మార్లబీడు,ర్యాలంపాడు గ్రామాలలో గ్రామ ప్రజలు గొంగళ్ల రంజిత్ కుమార్కి వీరతిలకం దిద్ది పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ పాలకులు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా పేద వర్గాలకు న్యాయం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. బహుజన నాయకత్వాన్ని బలపరచడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అర్హులైన వారికి కచ్చితంగా పేదలకు అందాల్సిన పథకాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, అవనిశ్రీ, పరుషరాముడు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు, కార్యదర్శిరాము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప,కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి,భీమన్ గౌడ్, రాము, హనుమంతు రెడ్డి, దస్తగిరి గౌడ్,గట్టు మండల అధ్యక్షుడు బలరాం, తదితరులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు ,ఇంటర్మీడియట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా ఐ డీఓ సి సమావేశం హాలు నుంచి కలెక్టర్ డాక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఉన్నతాధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల600 పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహి స్తున్నామ ని తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలి పారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండా లని పేర్కొ న్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధికశ్రద్ధ వహించాలని ఆదేశించారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహి స్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ bse.telangana.gov.inలో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవా లని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఉన్న 11 పరీక్షలను ప్రస్తుతం 6 పరీక్షలకు కుదించామని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 7,053 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 36



కేంద్రాలుఏర్పాటు చేశామని, పోలిస్ స్టేషన్ కు దూరంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు కోసం రూట్లను గుర్తించామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీ లకు, మున్సిపాలిటీలకు అప్పగించామని అన్నారు.10వ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు జరిగే పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12. 45 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు 36, డిపార్ట్మెంట్ల అధికారులు 36, ఇన్విజిలేటర్లు 450, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పరీక్షలను పర్యవేక్షిస్తారని తెలిపారు.144సెక్షన్ అమలు, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం ఆశాలు అందుబాటులో ఉండాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలని డిఎంహెచ్వో కు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ముందే హాజరు అయ్యేలా చూడాలని వారిని క్షుణ్ణంగా తనకి చేసి పరీక్షా కేంద్రంలోకి వదలాలన్నారు. ఆర్టీసీ వారు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్పీ రక్షిత కే మూర్తి, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్. డీ. ఓ. పద్మావతి,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, పోస్టల్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనేక సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే





నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఇడ్లూర్ లోని శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు దృష్టి లో ఉంచుకొని అభివృద్ధి పనులు చేయటం జరిగిందని. రాబోయే రోజులు మరింత అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకమై మరోసారి తమ సత్తాను చాటడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో వచ్చిన వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో అందరి అభిప్రాయాలు తెలుసుకొని వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు దీనికి ముందు ముఖ్యమంత్రి సందేశం ను నిలుగుర్తి గ్రామ ప్రజా ప్రతినిధి చదివి వినిపించారు. బిజ్వర్ కొత్తపల్లి గ్రామాల నుండి ఇతర పార్టీ కార్యకర్తలు యువ కులు, బీఆర్ఎస్ పార్టీలు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దేవర మల్లప్ప, జెడ్పీటీసీ అశోక్ గౌడ్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి వైస్ ఎంపీపీ ఎలా గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కో ఆప్షన్ నెంబర్ శబ్బు, వివిధ గ్రామాల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి నాగిరెడ్డి శివ రామరాజు హి బా దుల్ రెహ్మన్ కృష్ణ మీనన్. పొర్ల రహీం ఎస్ ఎం షకీల్ అనిల్ రెడ్డి , శివరాములు, సురేష్, సమృద్ధి, సామి, నాసిర్ ఖాన్, జయప్రకాశ్ రెడ్డి , ఎల్లప్ప,భాస్కర్రెడ్డి,ఆసిఫ్తో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్లో మత్స్య సహకార సంఘం భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలకు ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మత్స్య సహకార సంఘం నాయకులు శివరామరాజు, బీఆర్ఎస్ నాయకులు జగదీష్గౌడ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వం పనిచేస్తుంది

ప్రభుత్వం పేదల అభివృద్ధి తో పాటు ఆరోగ్య సంరక్షణ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని కొల్లూర్ గ్రామంలో ఉచిత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కంటి వెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం : డీఎస్పీ

మక్తల్ : మండల కేంద్రంలోని కేశవ నగర్ కాలనీలో సాయంత్రం 4 గంటల నుంచి 06 గంటల వరకు సీఐ సీతయ్య ఆధ్వర్యంలో సీఐ లు 02, ఎస్ఐ -07, ఏఎస్ఐ -04, హెచ్సీలు 4, పీసీలు 40, స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 60లి మంది పోలీసు అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మొత్తం 07 పార్టీలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి 120 ఇళ్లను సోదాలు నిర్వహించారు.సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూయించి తమ తీసుకపో వాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. వాహనాల సంబంధించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల



దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి గారు తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ లు సీతయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు పర్వతాలు, రాములు, విక్రమ్, విజయ భాస్కర్, నరేందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ టీడీపీ కార్యాలయ ఆవరణలో బుధవారం టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ మిత్ర యాదవ్, పట్టణ అధ్యక్షులు గంటనోళ్ల గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ఏర్పడిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని టిడిపి మహబూబ్ నగర్ నియోజకవర్గ నాయకులు దామరగిద్ద మండలం కందేన్ పల్లి ఉపసర్పంచ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు. 2 రూపాయలకు కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు. అనంతరం హైదరాబాదులో జరిగే ఆవిర్భావ వేడుకలకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మొగులప్ప, వీరన్న గౌడ్ ,రంగయ్య, బసవరాజ్ ,అంజిలప్ప ,వెంకటప్ప, రాజప్ప ,వెంకటప్ప, నారాయణపేట నుండి భాస్కర్ రెడ్డి, జి. శివకుమార్, మంగలి గోపి, శ్రీకాంత్ భోగం, బాలాజీ యాదవ్, సత్యనారాయణ గౌడ్ ,బన్నప్ప, బాలచందర్, పాషా, కిష్టప్ప ,తదితరులు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులకు శిక్షణ ..



మఖ్తల్ : నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ నియోజకవర్గం లో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్, జై మఖ్తల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 44 ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి విద్యార్థులకు పూర్తిగా సాఫ్ట్వేర్ ఉద్యోగులచే అవగాహన కల్పించడంతో పాటు ఒత్తిడిని జయించి పరీక్షల్లో ఉన్నతంగా రాణించేలా తర్ఫీదు ఇచ్చారు. గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని దాదాపు 100 మంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులతో మమేకమై వారికి ఓరియంటేషన్ ప్రోగ్రాం పై శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు చేపట్టిన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ హర్ష ప్రశంసించారు. రమ్య శర్మ, అభిలాష్ రంగినేని, రోహిత్ సాయిరాం దాస్ పల్లి, పూజ బండారి తదితరులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్న మహమ్మద్ ఇలియాజ్, వర్షిత, మేఘన, రాణా ప్రతాప్, వినయ్ తూము తదితరులకు సందీప్ కుమార్ మఖ్తల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రేపు ఇంటర్వ్యూలు

ఊట్కూర్ : మండలంలో మైనార్టీ కార్పొరేషన్ కింద రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కాళప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 7 యూ నిట్లగాను 120 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్హత, ఆదాయం కులం ఆధార్ కార్డు తో ఇంటర్వ్యూకు హాజ రు కావాలని సూచించారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు వినతి



ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామ పంచ మజీద్ కు సంబంధించిన ఓజు.తారక్ ఖానా. నూతన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ కు వినతిపత్రం అందజేసినట్లు చిన్నపొర్ల గ్రామ ముస్లింలు బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన అనుకూలంగా స్పందిం చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మజీద్ న్యాయ బే సదర్ దయ్యల్ కాసిమ్ ఎస్ఎంషకీల్ ఈర్షత్ అత్తవుల్లా.బందే నమాజ్ కౌసర్ సల్మాన్ ఉన్నారు.

అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలి



ఊట్కూర్ : గ్రామాలలో అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఊట్కూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎల్లయ్య , ఈసీ శ్రీనివాస్ , టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే.. బహుజన రాజ్యాధికార యాత్ర



అలంపూర్ : ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర నిర్వహిస్తున్నారని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని తెలంగాణ టూరిజం హెూటల్ నందు ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బీఎస్పీ చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర 300 రోజులకు చేరుకుందని, నేటి నుండి అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, రాజోలి, ఇటిక్యాల, అయిజ మండలాలోని అన్ని గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. బహుజన రాజాధికార యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి కనకం బాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న, అలంపూర్ మండల అధ్యక్షులు నాగరాజు, సంతోష్ నగర్ బూత్ అధ్యక్షులు సుధాకర్, లింగానవాయి బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, బుక్కపుర్ బూత్ అధ్యక్షులు రమేష్ , మైనారిటీ నాయకులు ఉబేద్, బీఎస్పీ బూత్ కమిటీ నాయకులు దేవరపోగు బాబు, శ్రీకాంత్, సునీల్, రవి రాజ్, రేపల్లె రమేష్, ప్రకాశం, మద్దిలేటి, బుచ్చన్న పాల్గొన్నారు.

నేటినుంచి పనులు ప్రారంభిస్తా : వర్కటం

మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో గల రూ. 75 వేలతో హిటాచి ద్వారా కాలువలో పేరుకపోయిన ఆపు ఇతరతర మొక్కలను తొలగించుట పనులకు రేపటి నుంచి పనులు మొదలు సంఘంబండ బీమా ప్రాజెక్ట్ క్రింది భాగం కాల్వ పెద్ద కాలువలో మొలసిన చెట్లను , మొక్కలను, ఆపును ఇతరత్రా చెట్ల తొలగిస్తానని చెప్పారు. నేరడుగం, వర్క్యూర్, నేరడగం దొడ్డి, తాళం కేరి, కొత్తపల్లి గ్రామాల రైతులకు కాలువ నీళ్ల అందక వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని ప్రజా ప్రతినిధులకు తెలిపిన పట్టించుకో వడం లేదని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సంఘటనపై మక్తల్ బీఆర్ఎస్ నేతచ, వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్రెడ్డికి విషయం తెలపగా వెంటనే వర్కటం స్పందించి త్వరగాతిగా స్పాట్ కు వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని కాల్వలో పెరిగిన మొక్కలను తొలగించుటకు రేపటినుంచి పనులు మొదలుపెట్టి నాలుగు గ్రా మాల రైతులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు, రైతులు చాలా సం తోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘు, తాయప్ప, హను మంతు, నాగరాజు, అశోక్ గౌడ్, లియాకత్ అలీ, శ్రీను, కృష్ణయ్య బాలప్ప, నరసింహులు, శంకరప్ప, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.